జనం కోసం - మన అక్షరం

# అక్షర వెలుగు

TELTEL02057

www.aksharavelugu.com

తెలుగు దిన పత్రిక






శని వారం | 02.04.22 | తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | ఎడిటర్: పృద్విరాజు. జి | సంపుటి - 01, సంచిక-40 | పేజీలు - 4 | వెల రూ. 5

Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Karimnagar, Warangal, Mahaboobnagar, Kammam, Medak



- ముంబై ఎనైఎ కార్యాలయానికి మెయిల్
- అప్రమత్తం అయిన కేంద్ర హోంశాఖ దర్యాప్తునకు ఆదేశాలు

**ముంబై, ఏప్రిల్ 1 (అక్షర వెలుగు):** ప్రధాని నరేంద్ర మోడీని చంపేస్తామంటూ ముంబైలోని ఎన్ఐఏ కార్యాలయా నికి బెదిరింపు మెయిల్ వచ్చింది. మోడీ హత్యకు కుట్ర చేసినట్లు ఈ మెయిల్‌లో పేర్కొన్నారు. ప్రధాని హత్య కోసం 20 మంది స్లీపర్ సెల్స్ ఫిబ్రవరి 28 నుంచి రెడీగా ఉన్నారని.. 20 కేజీల ఆర్డీఎక్స్‌ను కూడా సిద్ధం చేసినట్లు అందులో పేర్కొన్నారు. ప్రధానితో పాటు వేలాది మందిని హతమారుస్తామని, ఇందుకోసం దేశవ్యాప్తంగా 20చోట్ల దాడులకు ప్లాన్ సిద్ధం చేసినట్లు చెప్పారు. ప్రధాని నరేంద్రమోడీ తన జీవితాన్ని నాశనం చేశాడని మెయిల్ పంపిన వ్యక్తి ఆరోపించాడు. పలు టెర్రరిస్టు ఆర్గనైజేషన్ లు కుట్రలో పాలుపంచుకుంటున్నట్లు అందులోని వివరాలను బట్టి తెలుస్తోంది. బెదిరింపు మెయిల్‌పై కేంద్ర హోం శాఖ అత్యున్నత స్థాయి దర్యాప్తునకు ఆదేశించింది. వివరాలను పలు ఏజెన్సీలకు పంపి ఐపీ అడ్రస్‌తో పాటు మెయిల్‌ను ఎవరు పంపారు.. ఎక్కడి నుంచి పంపారు? అన్న విషయాలపై ఆరా తీస్తున్నారు. దేశంలో అత్యంత విషాద ఘటనను సృష్టించేందుకు సిద్ధంగా ఉన్న వ్యక్తులతో తాను టచ్‌లో ఉన్నానని,

## ప్రధాని మోడీని హతమారుస్తాం

- పరీక్షలను పండగా చూడాలి
- అనవసర గందరగోళం తగదు
- పరీక్షలు మనమెక్కే మెట్లు మాత్రమే
- పరీక్షపై చర్చా కార్యక్రమంలో ప్రధాని మోడీ
- విద్యార్థుల అనుమానాలను నివృత్తి చేసిన ప్రధాని

2

## సంస్కృతి మహోత్సవంలో
# పాల్గొన్న గవర్నర్

ఆజాదీకా అమ్మృతోత్సవంలో భాగంగా ప్రదర్శన ● ఫోటో ప్రదర్శనను తిలకించిన,తమిళిసై, కిషన్ రెడ్డి



**హైదరాబాద్, ఏప్రిల్ 1 (అక్షర వెలుగు):** నగరంలోని ఇందిరా పార్క్ వద్ద ఎన్టీఆర్ స్టేడియంలో జరుగుతున్న జాతీయ సంస్కృతి మహోత్సవవానికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డితో కలసి గవర్నర్ తమిళి సై హాజరయ్యారు. తెలంగాణ స్వాతంత్ర సమరయోధుల జీవిత విశేషాలపై ఏర్పాటు చేసిన ఫోటో గ్యాలరీని గవర్నర్ సందర్శించారు. అలాగే ఏక్ భారత్, శ్రేష్ట్ భారత్ స్టాల్స్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా గవర్నర్ తమిళి సై మాట్లాడుతూ సంస్కృతి మహోత్సవ్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నందుకు సంతోషిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రజలు మద్దతు ఇవ్వాలని, విజయవంతం చేయాలని కోరారు. వివిధ రాష్ట్రాలకు చెందిన స్టాల్స్ చాలా బాగున్నాయన్నారు. దేశ సంస్కృతిని ప్రజల్లోకి తీసుకువెళ్లడానికి ఇలాంటి కార్యక్రమాలు దోహదపడుతున్నాయని అన్నారు. ఈ సందర్భంగా ఓ ఆసక్తికర ఘటనచోటు చేసుకుంది. అక్కడ ఓ స్టాల్‌లో టోపీని తీసుకున్న గవర్నర్ దానిని కేంద్రమంత్రి తలపై పెట్టారు. తరవాత తానూ ఓ టోపి పెట్టుకున్నారు. భారత స్వాతంత్య్ర సమర యోధులు ముఖ్యంగా, ప్రత్యేకించి అంతగా ప్రచారం పొందని వీరులు చేసిన త్యాగాలను స్మరించుకొని యువతరానికి స్ఫూర్తిని అందించడం కోసం ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ లో భాగంగా దేశంలోని వివిధ ప్రాంతాల్లో స్వాతంత్య్ర సమర యోధులపై ప్రత్యేక ఫోటో ప్రదర్శన నగరంలోని ఎన్టీఆర్ స్టేడియంలో శుక్రవారం ప్రారంభమైంది. తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ , కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి ఎన్టీఆర్ స్టేడియంలో తెలుగు స్వాతంత్య్ర సమరయోధుల ఫోటో ఎగ్జిబిషన్ ను సందర్శించారు. శుక్రవారం నుంచి మూడవ తేదీ వరకు ఈ ప్రదర్శన వుంటుందని నిర్వాహకులు తెలిపారు. సంస్కృతీ మహోత్సవ్‌లో భాగంగా కేంద్ర ప్రభుత్వ సమాచార ,ప్రసార మంత్రిత్వ శాఖ రీజనల్ అవుట్ రీచ్ బ్యూరో (ఆర్ వో బి) తెలుగు స్వాతంత్య్ర సమరయోధుల పై ఈ ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసింది. బ్రిటీష్ పాలనకు, అప్పటి నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడిన తెలుగు స్వాతంత్య్ర సమరయోధుల పాత్రను ఈ ఎగ్జిబిషన్ ప్రదానంగా వివరిస్తుంది. నిజాం(మిగతా 4వ పేజీలో)

## అక్రమాలను ప్రశ్నిస్తే హత్య కేసు

ప్రజల పక్షాన పోరాడుతుంటే కేసులతో వేధింపులు

జైలునుంచి విడుదలయిన కుట్ర కేసు నిందితులు

**హైదరాబాద్, ఏప్రిల్ 1 (అక్షర వెలుగు):** మంత్రి శ్రీనివాస్ గౌడ్ హత్య కుట్ర కేసులో అరెస్టయి, విడుదలైన రాఘవేందర్ రాజు, మున్నూరు రవి కీలక వ్యాఖ్యలు చేశారు. శ్రీనివాస్ గౌడ్ తప్పుడు కేసులు పెట్టి మమ్మల్ని ఇబ్బంది పెట్టారని రాఘవేందర్ రాజు అన్నారు. శుక్రవారం ఉదయం చర్లపల్లి జైలు నుంచి బెయిల్ మీద రాఘవేందర్, మున్నూరు రవి విడుదలయ్యారు. మహబూబ్ నగర్ ప్రజల పక్షాన పోరాటం చేస్తున్న మాపై శ్రీనివాస్ గౌడ్ తప్పుడు కేసుల పెట్టించి వేధిస్తున్నాడు. అర్హతలేని మనిషి మంత్రి హోదాలో కొనసాగుతున్నాడు. ఎన్నికల కమిషన్‌ను మోసం చేసిన విషయం బయటపడుతుందనే మా పై కేసులు పెట్టారు. ఎన్నికల కమిషన్‌కు అఫిడవిట్ వేయడంతో మేం టార్గెట్ అయ్యాం. దొంగల్లా మమ్మల్ని కిడ్నాప్ చేసి.. అరెస్ట్ చేయించారు. శ్రీనివాస్ గౌడ్ పై హత్య కుట్ర చేశాం అంటున్నారు. మరి ఆయన ఇప్పటి వరకు ఎందుకు ఫిర్యాదు చేయలేదు. తప్పుడు కేసులపై మేం లీగల్‌గా పోరాటం చేస్తాం. రిమాండ్ రిపోర్టులో నమోదు చేసిన తేదీల్లో.. మేం ఎక్కడెక్కడ(మిగతా 4వ పేజీలో)

## దర్శకుడు శరత్ కన్నుమూత

**హైదరాబాద్, ఏప్రిల్ 1 (అక్షర వెలుగు):** తెలుగు చిత్ర పరిశ్రమలో విషాదం చోటు చేసుకుంది. సీనియర్ డైరెక్టర్ శరత్ కన్నుమూశారు. గత కొంతకాలంగా క్యాన్సర్ తో బాధపడుతున్న శరత్.. ఆరోగ్యం క్షీణించడంతో శుక్రవారం మృతి చెందారు. దీంతో టాలీవుడ్‌లో విషాదం నెలకొంది. పలువురు సినీ ప్రముఖులు ఆయనకు నివాళులు అర్పించారు. శనివారం 11 గంటలకు మహా ప్రస్థానంలో అంత్యక్రియలు నిర్వహిస్తారని తెలుస్తోంది. 'చాదస్తపు మొగుడు' మూవీతో తెలుగు పరిశ్రమకు దర్శకుడిగా పరిచయమైన శరత్.. దాదాపు 20 చిత్రాలకు డైరెక్షన్ చేశారు. ముఖ్యంగా సుమన్, బాలకృష్ణతో ఆయన సూపర్ హిట్స్ అందుకున్నారు. బాలయ్యతో పెద్దన్నయ్య, పెద్దింటి అల్లుడు, వంశోద్ధారకుడు లాంటి హిట్ సినిమాలను తెరకెక్కించారు. శరత్మృతిపై నటుడు బాలకృష్ణ తీవ్రిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఆయన మృతికి సంతాపం తెలిపారు.

## సెల్ఫ్ డబ్బా ఆపి చర్యలు తీసుకోండి

వరంగల్ ఎంజిఎం ఘటనపై రేవంత్ ట్వీట్



**హైదరాబాద్, ఏప్రిల్ 1 (అక్షర వెలుగు):** కెసిఆర్ కిట్..ఆస్పత్రుల్లో అన్ని వైద్య సేవలు అంటూ సెల్ఫ్ డబ్బాలుకొట్టుకోవడం మానుకోవాలని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఘాటుగా విమర్శించారు. డబ్బాలు మాని సౌకర్యాలపై దృష్టి పెట్టాలన్నారు. వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్సలో వున్న రోగిని ఎలుకలు గాయపరిచిన ఘటన సంచలనం కలిగించింది. ఐసీయూలో భీమారంకు చెందిన రోగి శ్రీనివాస్ కాళ్లు, చేతులను ఎలుకలు కొరికాయి. దీంతో రోగికి తీవ్రంగా రక్తస్రావం జరిగింది. ప్రస్తుతం రోగి శ్రీనివాస్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనపై వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావు సీరియస్ అయ్యారు. తక్షణమే విచారణకు ఆదేశించారు. దీనిపై రేవంత్ కూడా తీవ్రంగా స్పందించారు. ఆసుపత్రిలో శానిటేషన్ పనులు సరిగా చేయకపోవడం వల్లే ఎలుకలు వస్తున్నాయని అధికారులు ప్రాథమికంగా నిర్ధారించిన సంగతి తెలిసిందే. దీంతో ఆస్పత్రిలో డ్రైనేజీ, పారిశుధ్య పనులను మెరుగుపర్చాలని అధికారులను అడిషనల్ కలెక్టర్ ఆదేశించారు. మౌలిక వసతులు మెరుగుపరచకుండా సెల్ఫ్ డబ్బా కొట్టుకుంటున్నారని రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. వరంగల్ ఎంజిఎం గురించి గొప్పలుచెప్పిన వారు ఇప్పుడు ఏం సమాధానం చెబుతారని అన్నారు. వెంటనే ఆస్పత్రుల్లో సౌకర్యాల కల్పనపై దృష్టి పెట్టాలన్నారు.

## ఎంజిఎం ఘటనలో
# సిబ్బంది నిర్లక్ష్యం

- ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదు
- రోగి శ్రీనివాస్‌ను నిమ్స్‌కు తరలిస్తాం
- మెరుగైన వైద్యం అందించే ఏర్పాట్లు
- ఆస్పత్రి నిర్వహణను మెరుగు పరుస్తాం
- ఆస్పత్రిని పరిశీలించి బంధువులను పరామర్శించిన ఎర్రబెల్లి



**వరంగల్, ఏప్రిల్ 1 (అక్షర వెలుగు):** వరంగల్ ఎంజీఎం ఆసుపత్రి లో సిబ్బంది నిర్లక్ష్యం వల్లే రోగిన ఎలుక కొరికిన ఘటన జరిగిందని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వెల్లడించారు. రోగి శ్రీనివాస్ ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నప్పటికీ.. ఐసీయూలో ఎలుకలు కరవడం పూర్తిగా బాధ్యతారాహిత్యమన్నారు. ఆస్పత్రులను మెరుగు చేస్తున్నామని.. ఇలాంటి లోపాలు ఉండటం కూడా సరికాదని మంత్రి తెలిపారు. రోగిని ఎలుకలు కొరికేయడం నిర్లక్ష్యాన్ని సూచిస్తోంది. ఘటనపై సమగ్ర విచారణ చేస్తున్నాం. ఇంకా ఎవరిదైనా నిర్లక్ష్యం ఉందని తేలితే కఠిన చర్యలు తీసుకుంటాం. రోగిని మెరుగైన వైద్యం కోసం నిమ్స్‌కు తరలించాలని నిర్ణయించామని ఎర్రబెల్లి దయాకర్ అన్నారు. మంత్రి(మిగతా 4వ పేజీలో)

## ఇక అన్ని వర్గాలకు దళితబంధు విస్తరణ





- ఇదో సామాజికి ఉద్యమంగా తీసుకున్నాం
- బడ్జెట్‌లో రూ.17800 కోట్లు కేటాయించాం
- 24 గంటల కరెంట్ ఇస్తున్నది తెలంగాణలోనే
- గుజరాత్‌లోనై పవర్ హాలిడేలు నడుస్తున్నాయి
- బిజెపి ఒక్క మంచిపని కూడా చేయడం లేదు
- దళితబంధుయూనిట్లు పంపిణీ చేసిన మంత్రి హరీష్

**సంగారెడ్డి, ఏప్రిల్ 1 (అక్షర వెలుగు):** దళిత బంధును రాబోయే రోజుల్లో ఇతర వర్గాలకు విస్తరిస్తామని ఆర్థిక మంత్రి హరీష్ రావు అన్నారు. శుక్రవారం పటాన్‌చెరులో దళితబంధు పథకం లబ్దిదారులకు మంత్రి యూనిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ... దళితబంధు ఓ సామాజిక ఉద్యమమన్నారు. ఈ బడ్జెట్‌లో రూ.17800 కోట్లు దళితబంధు కోసం కేటాయించామని తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రంలో 2 లక్షల మందికి దళిత బంధు అందిస్తామని చెప్పారు. దళిత(మిగతా 2వ పేజీలో)

## ముడిబియ్యం ఎంతయినా కొంటాం

- ఒప్పందద మేరకు ధాన్యం సేకరణ
- పంజాబ్ తరహాలనే బియ్యం సేకరణ
- బాయిల్డ్ రైస్ ఇవ్వబోమని తెలంగాణ హామీ ఇచ్చింది
- ధాన్యం అంటే ముడిబియ్యమే..వడ్లు కాదన్న పీయూష్
- రాజ్యసభలో సభ్యుల ప్రశ్నలకు సమాధానం ఇచ్చిన మంత్రి



**న్యూఢిల్లీ,ఏప్రిల్ 1 (అక్షర వెలుగు):** ధాన్యం సేకరణపై కేంద్ర విధానం స్పష్టంగా ఉందని మరోమారు కేంద్రం స్పష్టం చేసింది. ధాన్యం సేకరణ అంశంపై కేంద్రమంత్రి పీయూష్ గోయల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రాజ్యసభలో ధాన్యం సేకరణపై పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి పీయూష్ గోయల్ సమాధానం ఇచ్చారు. ధాన్యం అంటే ముడి బియ్యం అని,వడ్లుకాదని కూడా స్పష్టం చేశారు. ముడి బియ్యం ఎంతైనా కొంటామని మంత్రి అన్నారు. శుక్రవారం రాజ్యసభ సమావేశాల్లో భాగంగా ప్రశ్నోత్తరాల సమయంలో ధాన్యం సేకరణపై అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు. ఈ నేపథ్యంలో బాయిల్డ్ రైస్‌పై మరోసారి తన విధానాన్ని కుండబద్దలు కొట్టినట్టుగా చెప్పారు. బాయిల్డ్ రైస్‌ను సేకరించమని, వీటినిఅవసరమనుకున్న రాష్ట్రాలు అవే తయారు చేసుకోవాలన్నరు. కేంద్రం కేవలం ప్రజలు ఉపయోగించే బియ్యం మాత్రమే సేకరిస్తుందని అన్నారు. ఈ క్రమంలో రాష్ట్రాల నుంచి బాయిల్డ్ రైస్ సేకరించేది లేదని రాజ్యసభలో పీయూష్ గోయల్ స్పష్టం చేశారు. ఈ మేరకు అన్ని రాష్ట్రాలు లిఖిత పూర్వకహామీలు ఇచ్చాయన్నారు. ఇందులో తెలంగాణ కూడా ఉందన్నారు. అవసరాల రీత్యా రాష్ట్రాలే బాయిల్డ్ రైస్ సేకరించాలని సలహా ఇచ్చారు.. కేంద్రం మాత్రం సేకరించేది లేదని తేల్చేశారు..(మిగతా 2వ పేజీలో)

## విహెచ్‌కు కాంగ్రెస్ పిలుపు

**హైదరాబాద్, ఏప్రిల్ 1 (అక్షర వెలుగు):** కాంగ్రెస్ సీనియర్ నేత వీహెచ్ కు ఢిల్లీ నుంచి పిలుపు వచ్చింది. కాంగ్రెస్ నేత రాహుల్‌తో మొన్న ఢిల్లీలో జరిగిన సమావేశానికి వీహెచ్‌కు ఆహ్వానం అందలేదు. దీనిపై వీహెచ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తనకు సమాచారం ఇవ్వకుండా రాష్ట్ర ఇంచార్జి మాణిగం ఠాగూర్ అవమానించారని వీహెచ్ గుర్రుగా ఉన్నారు. దీనిపై ఏఐసీసీకి వి.హనుమంతరావు ఘాటు లేఖ రాశారు. దీనిపై స్పందించిన ఏఐసీసీ కార్యాలయం ఢిల్లీ వచ్చి కలవాల్సిందిగా వీహెచ్‌కు ఫోన్‌లో తెలియజేసింది. దీంతో సోనియా గాంధీ, రాహుల్ గాంధీలను వీహెచ్ ప్రత్యేకంగా కలవనున్నారు.

## కమర్షియల్ సిలిండర్ ధరలపై కెటిఆర్ ఫైర

ఏప్రిల్ ఫూల్ అయితే బాగుండని ట్వీట్

**హైదరాబాద్, ఏప్రిల్ 1 (అక్షర వెలుగు):** ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటున్న కేంద్ర ప్రభుత్వాన్ని మంత్రి కేటీఆర్ ట్విట్టర్ వేదికగా తూర్పారపడుతూనే ఉన్నారు. పెట్రోల్, డీజిల్ ధరలతో పాటు గృహ వినియోగ సిలిండర్ ధరలను పెంచిన సమయంలోనూ కేటీఆర్ కేంద్రాన్ని తప్పుపడుతూ ట్వీట్ చేశారు. తాజాగా కమర్షియల్ సిలిండర్ ధరల పెంపుపై కూడా బీజేపి(మిగతా 2వ పేజీలో)

జనం కోసం - మన అక్షరం
అక్షర వెలుగు
www.aksharavelugu.com
తెలుగు దిన పత్రిక

# సంపాదకీయం

## వసంతం వెల్లివిరిసే శుభకృత్ !

ఉగాది అంటే యుగారంభమని నమ్మిక..పురాణాల ప్రకారం బ్రహ్మదేవుడు ఇదే రోజున విశ్వాన్ని సృష్టించా డని పురాణోక్తి. ఈ యేడు శుభకృత్ నామ సవంత్సరం కావడంతో మనకంతా మంచే జరుగుతుందని పండితులు ఆకాంక్షిస్తున్నారు. చైత్ర శుక్ల పాడ్యమి రోజున బ్రహ్మదేవుడు తన సృష్టి ముగించాడనీ, అదే యుగారంభమనీ చెబుతారు. అయితే, ఆ రోజునే సృష్టి ప్రారంభమయిందనీ అందుకే ఆ రోజు యుగాదిగా పరిగణన పొందిందనీ అంటారు. ఉగస్య ఆది అనేదే ఉగాది. ఉగ అనగా నక్షత్ర గమనం.జన్మ ఆయుష్షు అని అర్థాలు. వీటికి 'ఆది' అనగా మొదలు ఉగాది. అనగా ప్రపంచం జన్మ ఆయుష్షులకు మొదటిరోజు కనుక ఉగాది అయింది. ఇంకొకవిధంగా చెప్పాలంటే, 'యుగం' అనగా రెండు లేక జంట అని కూడా అర్థం. ఉత్తరాయణ, దక్షిణాయనములనబడే ఆయన ద్వయ సంయుతం యుగం సంవత్సరం కాగా, ఆ యుగానికి ఆది యుగాది అయింది. అదే సంవత్సరాది. ఉగాది వసంతాలకు గల అవినాభావ సంబంధం, సూర్యునికి సకల ఋతువులకు ప్రాతః సాయం కాలాది త్రికాలములకు ఉషాదేవతయే మాతృస్వరూపం. భారతీయ సంప్రదాయం ప్రకారం చైత్ర శుక్ల పాడ్యమి నాడే . వేదాలను హరించిన సోమకుని వధించి మత్స్యవతారిదారియైన విష్ణువు వేదాలను బ్రహ్మ కప్పగించిన శుభతరుణ పురస్కారంగా విష్ణువు ప్రీత్యర్థం 'ఉగాది' ఆచరణలోకి వచ్చెనని పురాణ ప్రతీతి. చైత్రశుక్లపాడ్యమినాడు విశాలవిశ్వాన్ని బ్రహ్మదేవుడు సృష్టించాడు కనుక సృష్టి ఆరంభించిన సంకేతంగా ఉగాది . శాలివాహన చక్రవర్తి చైత్రశుక్లపాడ్యమి నాడే పట్టాభి షిక్తుడై తన శౌర్యపరాక్రమాలతో శాలివాహన యుగకర్తగా భాసిల్లిన కారణాన ఆ యోధాగ్రని స్మృత్యర్థం ఉగాది ఆచరింపబడుతుందని చారిత్రక వృత్తాంతం. మొత్తంగా 60 వసంతాలు ఉంటాయి. ప్రభవతో మొదలై 60 ఏళ్ల తరవాత మళ్లీ ప్రభవ వస్తుంది. ప్రస్తుతం మనం శుభకృత్‌లోకి ప్రవేశిస్తున్నాం. ఇది శుభాన్ని సమకూర్చే సంవత్సరమని ప్రతీతి.ఏది ఏమైనా జడప్రాయమైన జగత్తులో చైతన్యాన్ని రగిలించి మానవాళిలో నూతనాశయాలను అంకురింప చేసే శుభదినం ఉగాది. శిశిర ఋతువు ఆకురాలు కాలం. శిశిరం తరువాత వసంతం వస్తుంది. చెట్లు చిగుర్చి ప్రకృతి శోభాయమానంగా వుంటుంది. కోయిలలు కుహూకుహూ అని పాడుతాయి.ఉగాది రోజు నుండే తెలుగు సంవత్సరం మొదలవుతుంది కాబట్టి ఇది తెలుగువారి మొదటి పండుగ. ఉగాది రోజున కొత్తగా పనులు ప్రారంభించుట పరిపాటి. ఆ రోజున ప్రాతః కాలమున లేచి ఇళ్లు, వాకిళ్లు, శుభ్ర పరచుకుంటారు. ఇంటి గుమ్మాలకు మామిడి తోరణాలు కట్టి అలంక రిస్తారు. తలంటి స్నానం చేసి, కొత్త బట్టలు ధరించి, ఉగాది పచ్చడితో దినచర్య ప్రారంభిస్తారు. ఉగాది పచ్చడి ఈ పండుగకు ప్రత్యేకమైంది. షడ్రుచుల సమ్మేళనం.తీపి, పులుపు, ఉప్పు, కారం, చేదు, వగరు అనే ఆరు రుచులు కలసిన ఉగాది పచ్చడి తెలుగువారికి ప్రత్యేకం. సంవత్సరం పొడుగునా ఎదురయ్యే మంచి చెడులను, కష్ట సుఖాలను సంయమనంతో స్వీకరించాలన్న సందేశాన్ని ఉగాది పచ్చడి మనకు తెలియజేస్తుంది..

ఎడిటర్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలకు
ఉగాది పండుగ శుభాకాంక్షలు
పినపాక స్థానిక ఎమ్మెల్యే రేగా

భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్1 (అక్షర వెలుగు): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పినపాక ఎమ్మెల్యే రేగా కాంతా రావు ఉగాది పర్వదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. శుభకృత్ నామ సంవత్సరము సందర్భంగా అందరికి మేలు జరగాలని ఆయన కోరుకున్నారు. గౌరవ ముఖ్య మంత్రి కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో అన్ని రంగాల్లో దూసుకెళుదని, ఈ తెలుగు నూతన సంవత్సరం లో మరింతగా అభివృద్ధి మరియు అన్ని శుభాలు జరగాలని ఆకాంక్షించారు. రాష్ట్రము సుభిక్షంగా ఉండాలని, అందరూ ఆయురు ఆరోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తెరాస అధ్యక్షులు రేగా కాంతారావు కోరుకున్నారు.



# ఇక అన్ని వర్గాలకు దళితబంధు విస్తరణ

(మొదటి పేజీ తరువాయి..) బంధు పథకం అమలు వేగంగా పూర్తి అవుతుందని, దళిత బంధుతో ఎస్సీల జీవితాల్లో విప్లవాత్మక మార్పులు రావాలని మంత్రి హరీశ్‌రావు అన్నారు. పటాన్‌చెరు నియోజకవర్గంలో దళిత బంధు ప్రాజెక్టులో భాగంగా 100 యూనిట్లను లబ్దిదారులకు స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డితో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడ లేని విధంగా దళితుల కోసం నేరుగా పది లక్షల రూపాయలు ఇస్తున్నామని తెలిపారు. గతంలో బ్యాంక్ లోన్లు కట్టకుండా దళితులు అప్పులపాలు అయ్యారు. నేడు దేశం మొత్తం తెలంగాణ వైపు చూస్తుందన్నారు. 300 వైన్ షాపులు దళితులకు కేటాయించాం. నూతన ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ తీసుకువచ్చామని మంత్రి పేర్కొన్నారు. అన్ని ప్రభుత్వ టెండర్లలో ఎస్సీల అవకాశం ఇస్తున్నామని, దళితుల సంక్షేమంలో తెలంగాణ దేశానికి రోల్ మోడల్‌గా నిలుస్తుందన్నారు. ఎస్సీ లతో ప్రారంభమైన కల్యాణ లక్ష్మి తర్వత అన్ని వర్గాల వారికి ఇస్తున్నామని తెలిపారు. దళిత బంధు ఒక పథకం కాదు, ఒక ఉద్యమం అని పేర్కొన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజలకు ఏమి చేయడంలేదని మండిపడ్డారు. అన్ని వర్గాల శ్రమను బీజేపీ ప్రభుత్వం దోచుకుంటున్నదని మంత్రి ఘాటుగా విమర్శించారు. ఎన్నికల కోసమే బీజేపీ స్టంట్ చేస్తుందని ఆరోపించారు. తెలంగాణలో పవర్ హాలిడే లేదు. మోదీ సొంత రాష్ట్రం గుజరాత్‌లో పరిశ్రమలకు పవర్ హాలిడే ఇస్తున్నారని గుర్తు చేశారు. దేశంలోనే తెలంగాణ పవర్ ఫుల్ స్టేట్‌గా మారిందన్నారు. సీఎం కేసీఆర్ ముందుచూపుతో రాష్ట్రంలో కరెంట్ సమస్య లేకుండా చేశాం. కేంద్రం తీరు వల్లనే దేశం మొత్తం కరెంట్ సంక్షోభంలో ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం గ్యాస్ రేటు పెంచి.. సబ్సిడీ తగ్గించారని మండి పడ్డారు. ఎన్నికలు అయిపోగానే పెట్రోల్ ధరలు పెంచుతున్నారన్నారు. బీజేపీ వాళ్ల మాటలు ఎక్కువ.. చేతలు తక్కువ అని మంత్రి విమర్శించారు. రాష్ట్రం ఏర్పడినప్పుడు 7778 మెగా వాట్ల ఉత్పత్తి ఉండేదని తెలిపారు. రాష్ట్రం ఏర్పడిన మొదటి రోజు నుంచి కష్టపడి ప్రస్తుతం 17305 మెగావాట్ల ఉత్పత్తి సామర్థ్యాన్ని చేరుకున్నామని చెప్పారు. త్వరలో 4000 మెగా వాట్లతో యాదాద్రి పవర్ ప్లాంట్ అందుబాటు లోకి వస్తుందని ఆయన తెలిపారు. ఆరు నెలల్లో 1600 మెగా వాట్ల సామర్థ్యం ఉన్న ఎన్టీపీసీ విద్యుత్ ఉత్పత్తి కేంద్రం అందుబాటులో వస్తుందన్నారు. మార్చి నెలలో 1200 కోట్లు ఖర్చు పెట్టి విద్యుత్ కొనుగోలు చేశామని అన్నారు. 20 రూపాయలకు ఒక యూనిట్ చొప్పున కొనుగోలు చేసి ప్రజలకు అందిస్తున్నామని వెల్లడించారు. దేశం మొత్తం కరెంట్ కోతల్లో ఉంటే.. తెలంగాణ విద్యుత్ వెలుగుల్లో ఉందన్నారు. దేశంలో విద్యుత్ కోతలకు కేంద్రం వైఖరే కారణమని ఆగ్రహించారు. దేశం అవసరానికి మించి విద్యుత్ అందుబాటులో ఉన్నా.. సరైన పంపిణీ వ్యవస్థ లేక కోతలు విధిస్తున్నారని మంత్రి హరీష్ రావు విమర్శలు గుప్పించారు,


# కెటిఆర్‌కు మిల్కెన్ ఇన్‌స్టిట్యూట్ ఆహ్వానం


**హైదరాబాద్, ఏప్రిల్ 1 (అక్షర వెలుగు):** రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్‌కు మరో అంతర్జాతీయ సదస్సుకు హాజరు కావాలని ఆహ్వానం అందింది. తమ సదస్సులో ప్రసంగించాలని అమెరికాకు చెందిన మిల్కెన్ ఇనిస్టిట్యూట్ కేటీఆర్‌కు ఆహ్వానం పంపింది. లాస్ ఏంజిల్స్‌లో మే 1 నుంచి 4వ తేదీ వరకు మిల్కెన్ ఇనిస్టిట్యూట్ 25వ వార్షిక సదస్సు జరగనుంది. సెలబ్రేటింగ్ ద పవర్ ఆఫ్ కనెక్షన్ పేరుతో సదస్సును నిర్వహించనున్నారు. ఈ సదస్సుకు వివిధ దేశాలకు చెందిన ప్రముఖులు హాజరు కానున్నారు. అంతర్జాతీయ సదస్సుకు ఆహ్వానించినందుకు మిల్కెన్ ఇనిస్టిట్యూట్‌కు కేటీఆర్ కృతజ్ఞతలు తెలిపారు. కరోనా తర్వాత ప్రపంచ ప్రముఖులకు కలిసేందుకు ఇది మంచి వేదిక అని కేటీఆర్ పేర్కొన్నారు.




# రైతుల విన్నపం మేరకు తాత్కాలిక రోడ్డు రద్దు

**నీటి పారుదల శాఖ సబ్ డివిజన్ కీలక ఆదేశం**



కాలువకు అడ్డంగా పోసిన మట్టి రోడ్డు నిర్మాణం

**మునుగోడు, ఏప్రిల్ 1 (అక్షర వెలుగు):** ఇసుక రీచ్ అనుమతుల్లో లోపాలు ఉన్నాయని అక్షర వెలుగు దిన పత్రిక పలుమార్లు ప్రచురించిన కథనాలకు స్పందన లభించింది. ఈ క్రమంలో పలివెల గ్రామంలో ఇసుక రీచ్ కోసం చెరువులో వేసిన రోడ్డు అనుమతులు రద్దు చేస్తున్నట్లు సంబంధిత అధికారులు అదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా చెరుపల్లి వెంకన్న మాట్లాడుతూ.. రోడ్డును రద్దు చేయటాన్ని స్వాగతిస్తున్నామని, ఇసుక రీచ్‌ను రద్దు చేసే వరకు పోరాటం కొనసాగిస్తామని, చెక్‌డ్యామ్, నీటి కుంటలు, చెరువులు ఉండటం వల్ల నీటి ఎద్దడికి ప్రమాదం ఉంటుందని, ఇసుక క్వారీపై తక్షనమే అధికారులు చర్యలు తీసుకొని క్వారీని రద్దు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చెరుకు కృష్ణయ్య, ఉప సర్పంచ్ బండ భాస్కర్ రెడ్డి, వార్డ్ మెంబర్ అన గంటి కృష్ణ, పాల సంఘం చైర్మన్ మాదగోని మల్లయ్య, ఆంజనేయ స్వామి గుడి చైర్మన్ కొండవీటి రామ్ రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు పంతంగి బాలయ్య తదితరులు పాల్గొన్నారు



అక్రమంగా ఇసుకను తరలించడం వల్ల నీటి ఎద్దడి ఎదురైయ్యే అవకాశం ఉంది. మూసివేసిన కాల్వను పునరుద్దరించాలి. వాగులను రక్షించేందుకు ఎంతటి పోరాటానికైనా సిద్ధంగా ఉన్నాం. ఇసుక క్వారీని రద్దు చేసే మా పోరాటం కొనసాగిస్తాం.

– మాదగోని సాయిలు
Ex.ఎంపీపీ



ఇసుక రవాణాను అరి కట్టడానికి అనేక ప్రయాత్నాలు చేశాం. అయినా రోడ్డు మాత్రమే రద్దు చేసామని అధికారులు చెబుతున్నారు. కాని ఇసుక క్వారీ కూడా రద్దు చేయాలి. అప్పటి వరకు మా పోరాటం ఆగదు.

– ఆనగంటి క్రిష్ణ
వార్డు మెంబర్

# కమర్షియల్ సిలిండర్ ధరలపై కెటిఆర్ ఫైర



(మొదటి పేజీ తరువాయి..) ప్రభుత్వాన్ని కేటీఆర్ ట్విట్టర్ వేదికగా విమర్శించారు. ఏప్రిల్ ఫూల్ తరహాలో జోక్ అయితే బాగుండేదని కేటీఆర్ ఎద్దేవా చేశారు. 19 కేజీల కమర్షియల్ సిలిండర్ ధర రూ. 250 పెంచుతూ చమురు సంస్థలు నిర్ణయం తీసుకున్నాయి. దీంతో ఆ గ్యాస్ సిలిండర్ ధర రూ. 2,253కు చేరింది. పెరిగిన ధరలు వెంటనే అమల్లోకి వస్తాయని తెలిపారు. ఇంధన ధరలను కేంద్ర ప్రభుత్వం అదేపనిగా పెంచుతుండడంపై మంత్రి కేటీఆర్ వ్యంగంగా విమర్శిస్తూ వస్తున్నారు. పెట్రో ధరలు గత పది రోజుల్లో తొమ్మిదోసారి పెరిగాయని ఒక ఆంగ్ల మీడియా సంస్థ ప్రచురించిన కథనాన్ని ఆయన స్క్రీన్‌షాట్ తీసి ట్విటర్‌లో షేర్ చేశారు. 'అచ్ఛే దిన్ తెచ్చినందుకు థ్యాంక్యూ మోదీజీ' అని వ్యాఖ్యానించారు. అలాగే యూపీఏ హయాంలో పెట్రో ధరలు పెరిగినప్పుడు నాడు గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న మోదీ.. కాంగ్రెస్ ను విమర్శిస్తూ చేసిన వ్యాఖ్యలను కూడా కేటీఆర్ ఈ సందర్భంగా ప్రధానికి గుర్తు చేశారు. మీ వ్యాఖ్యలే మీకు గుర్తుచేస్తున్నా? అప్పుడు యూపీఏ ప్రభుత్వం పెట్రో ధరలు పెంచితే, కేంద్ర ప్రభుత్వం విఫల మైందని, రాష్ట్రాల మీద భారం మోపుతోందని మీరు విమర్శించారని కేటీఆర్ ట్వీట్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం సమర్థంగా అమలు చేస్తున్న మిషన్ భగీరథ పథకాన్ని కొనియాడితే ప్రధాని స్థాయి వ్యక్తి హోదాకు సరిపోదని, ఆ కార్యక్రమానికి ఎన్ని నిధులు ఇచ్చారో జవాబు చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. మిషన్ భగీరథకూ కేంద్రం ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని ఆయన ధ్వజమెత్తారు. ఇటీవల టిఆర్ఎస్ కేంద్ర విధానాలపై గట్టిగానే విమర్శిస్తోంది. ప్రధానంగా ధాన్యం సేకరణ, పెట్రో ధరలపై ఘాటుగగా విమర్శలు సంధిస్తోంది.

# ముడిబియ్యం ఎంతయినా కొంటాం

(మొదటి పేజీ తరువాయి..) బాయిల్డ్ రైస్ సేకరించ బోమని గత ఖరీఫ్‌లోనే స్పష్టంగా చెప్పామని ఈ సందర్భంగా గుర్తుచేసిన మంత్రి ..ధాన్యం అంటే బియ్యమనే విషయంలో అనుమానలు అక్కర్లేదన్నారు. పదేపదే తెలంగాణ నుంచి వడ్లు అన్న డిమాండ్ రావడంపై కేంద్రమంత్రి అసమనం వ్యక్తం చేశారు. ముడిబియ్యం ఎంతయినా కొంటామని చెప్పినా.. ధాన్యం కొనడం లేదన్న ప్రచారం తగదన్నారు. తెలంగాణ ప్రభుత్వం పారా బాయిల్డ్ ఇవ్వమని రాతపూర్వకంగా ఇచ్చిందని, ఎంవోయూ ప్రకారమే ముడి బియ్యం ఇస్తామని రాసిచ్చారని పీయూష్ గోయల్ తెలిపారు. ఈ మేరకు పీయూష్ గోయల్ మాట్లాడుతూ.. ఇప్పుడు కొత్తగా వడ్ల సేకరణ అంశాన్ని తెరపైకి తీసుకొచ్చారని, ధాన్యం సేకరణ అంశానికి సంబంధించి సీఎం ద్వారా దమ్కీలు ఇస్తున్నారని తెలంగాణ ప్రభుత్వంపై పరోక్షంగా ఆరోపణలు చేశారు. పంజాబ్ తరహాలో కొనాలని తెలంగాణ సీఎం కేసీఆర్ లేఖ రాశారని,పంజాబ్‌లో పండే బియ్యాన్ని దేశమంతటా తింటారని ఈ సందర్భంగా పీయూష్ గోయల్ స్పష్టం చేశారు.. మరి అటువంటి బియ్యాన్ని ఇవ్వాలని కోరామని పీయూష్ గోయల్ అన్నారు. రైతులను తప్పుదోవ పట్టించేలా కానీ ధాన్యం కొనుగోలు సమయంలో జూన్ నెలలోనే మేం డబ్బులు చెల్లిస్తామని, కేంద్రం మాత్రం ఆగస్టులో ఆ అమౌంట్ ఇస్తుందని కేశవరావు అన్నారు. తమ వద్ద నుంచి ఎంత మొత్తంలో బియాన్ని కొనుగోలు చేస్తారో కేంద్రం స్పష్టంగా చెప్పాలని ఆయన అడిగారు. కేంద్ర ఆహార శాఖ తన లేఖల్లో కానీ ఒప్పందాల్లో కానీ వరి గురించి చెప్పిందని, కానీ ఎక్కడా బియ్యం అన్న పదాన్ని వాడలేదన్నారు. తెలంగాణలో భిన్న వెరైటీ ధాన్యం ఉంటుందని, ఒడిశా లో మరో రకంగా ఉంటుందని ఆయన అన్నారు. ఆ వెరైటీలతోనే బాయిల్డ్ రైస్ తయారు అవుతుందని ఎంపీ కేశవరావు అన్నారు.

# పరీక్షలను పండగగా చూడాలి



(మొదటి పేజీ తరువాయి..) చేసినట్టు అజ్ఞాత వ్యక్తి తెలిపాడు.ప్రధానమంత్రి మోదీని చంపుతామని బెదరిస్తూ ఎన్ఐఏకు మెయిల్ రావడం ఇది మొదటిసారి కాదు. 2018లోనూ పుణె పోలీసులకు వచ్చిన ఒక లేఖలో రాజీవ్ గాంధీని హత్య చేసిన తరహాలోనే మోదీని హత్య చేసేందుకు కుట్ర పన్నామనే సమాచారం ఉంది. 1991 మే 21 శ్రీపెరంబుదూరులో శ్రీలంకకు చెందిన ఆత్మహుతి బాంబర్ జరిపిన దాడిలో రాజీవ్ గాంధీ హత్యకు గురయ్యారు.

(మొదటి పేజి తరువాయి) **న్యూఢిల్లీ, ఏప్రిల్ 1 (అక్షర వెలుగు):** పరీక్షలు జీవితంలో ఒక భాగం మాత్రమేనని.. అవే జీవితం కాదని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. పరీక్షలను పండగలా చూడాలని అన్నారు. పరీక్షలపై విద్యార్థులకు ఉన్న అనుమానాలను తొలగించడానికి 'పరీక్షా పే చర్చా' కార్యక్రమాన్ని మోడీ నిర్వహించారు. అందులో భాగంగా ఆయన మాట్లాడుతూ.. ఇది తనకు చాలా నచ్చిన కార్యక్రమమని, కానీ కరోనా వల్ల విద్యార్థులను కలవలేకపోయానన్నారు. అయితే ఇప్పుడు మళ్లీ స్టూడెంట్స్‌ను కలుసుకోవడం హ్యాపీగా ఉందన్నారు. పరీక్షలంటే విద్యార్థులకంటే వారి పేరెంట్స్‌కు ఎక్కువ టెన్షన్ ఉంటుందన్నారు. పరీక్షలను పండుగల్లా చూడాలని సూచించారు. అనంతరం విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు మోడీ సమాధానాలు ఇచ్చారు. పరీక్షలనేవి జీవితంలో సహజ భాగమని.. ఎదుగుదల క్రమంలో ఎక్కాల్సిన మెట్లుగా భావించాలన్నారు. అనవసరంగా భయాందోళనకు గురికావొద్దని సలహా ఇచ్చారు. దిల్లీలోని తాలక్‌టోరా స్టేడియంలో నిర్వహించిన ఐదో విడత పరీక్షా పే చర్చ కార్యక్రమంలో విద్యార్థులతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాట్లాడారు. కరోనా కారణంగా సుదీర్ఘకాలం తర్వాత నిర్వహిస్తున్న పరీక్షా పే చర్చ-2022 కార్యక్రమంలో విద్యార్థులను కలుసుకోవటం తనకు ఎంతో ప్రత్యేకమన్నారు. పరీక్షలను ఒక పండగలా జరుపుకోవాలని సూచించారు. అంతకుముందు విద్యార్థులు రూపొందించిన కళాకండాల ప్రదర్శనను తిలకించారు.సమయాభావం వల్ల విద్యార్థుల ప్రశ్నలన్నింటికి ఈ వేదికపై సమాధానం ఇవ్వలేం. వీడియో, ఆడియో, సందేశాలు, టెక్ట్స్ రూపంలో నమో యాప్ ద్వారా అందిస్తాను. ఇక్కడ కూర్చున్న వారిలో తొలిసారి పరీక్షలకు హాజరవుతున్నవారెవరూ లేరు. పలుమార్లు పరీక్షలకు హాజరైనందున వాటి గురించి పూర్తి అవగాహన ఉంటుంది. మన జీవితంలో పరీక్షలు ఒక మెట్టు. పరీక్షల సమయంలో ఆందోళనకు గురికాకుండా ఉండాలి. స్నేహితులను అనుకరించకూడదు. నీకు వచ్చింది ఆత్మవిశ్వాసంతో పూర్తి చేయాలి. మీరంతా పరీక్షలను ఒక పండగలా జరుపుకోవాలి. ఆఫ్‌లైన్‌లో ఎలా జరిగిందో.. ఆన్లైన్‌లోనూ అదే జరుగుతుందన్నారు. ఇక్కడ మీడియం ముఖ్యం కాదు. మాధ్యమంతో సంబంధం లేకుండా, విషయాన్ని లోతుగా పరిశోధిస్తే, అర్థం చేసుకోవటంలో తేడా ఉండదని నరేంద్ర మోదీ అన్నారు. విద్యార్థులు ఆన్‌లైన్‌లో చదువుకుంటున్నప్పుడు తాము సమయాన్ని చదువుకోసం కేటాయిస్తున్నామా, సామాజిక మాధ్యమాల్లో గడుపుతున్నామా అని ఆత్మపరిశీలన చేసుకోవాలని మోడీ సూచించారు. విద్య జ్ఞానాన్ని పొందే సూత్రంపై ఆధారపడి ఉంటుందని, జాతీయ విద్యా విధానం ముసాయిదాను సిద్ధం చేసేందుకు చాలా మంది అందులో పాలుపంచుకున్నారని తెలిపారు. సుమారు 6-7 ఏళ్ల పాటు శోధించి రూపొందించామన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులతో పాటు నిపుణుల సూచనలు తీసుకున్నామని చెప్పారు. ఆన్ లైన్ క్లాసుల గురించి కూడా మోడీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆన్ లైన్ రీడింగ్ చేసేటప్పుడు చదువుతున్నారా లేదా రీల్స్ చూస్తున్నారనేది తమను తాము ప్రశ్నించుకోవాలని చమత్కరించారు. 'ఆన్ లైన్, ఆఫ్ లైన్ అనేది సమస్య కాదు. మాధ్యమం సమస్యే కాదు.. అసలు సమస్య మనసుతోనే. తరాన్ని బట్టి సాంకేతికంగా మార్పులు వస్తూ ఉంటాయి. ఇప్పుడీ డిజిటల్ యుగంలో నేర్చుకోవడం చాలా సులువుగా మారింది. ఆన్ లైన్ ఎంతో అవసరం. దీని నుంచి ఎంతో జ్ఞానాన్ని సముపార్జించొచ్చు. ఇలా నేర్చుకున్న జ్ఞానాన్ని దైనందిన జీవితంలో వినియోగించాలి' అని మోడీ పేర్కొన్నారు. ఇక ఉప్పల్ లోని కేంద్రీయ విద్యాలయం1లో ' పరీక్షా పే చర్చా' కార్యక్రమాన్ని వర్చువల్ గా నిర్వహించారు. ఇందులో సుమారు 3 వేల మంది స్టూడెంట్స్ పాల్గొన్నారు. పరీక్షలంటే విద్యార్థుల కంటే వారి పేరెంట్స్ కు ఎక్కువ టెన్షన్ ఉంటుందన్నారు. పరీక్షలను పండుగల్లా చూడాలని సూచించారు. అనంతరం విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు మోడీ సమాధానాలు ఇచ్చారు.



# న్యూ కిడ్స్ పాఠశాలలో ఘనంగా స్వాపరిపాలన దినోత్సవం




**నాగార్జునసాగర్, ఏప్రిల్ 1(అక్షర వెలుగు):** హిల్ కాలనీ న్యూ కిడ్స్ పాఠశాలలో సుపరిపాలన దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాశాఖ మంత్రిగా మేఘన కలెక్టర్ గా జ్ఞానేశ్వరి మున్సిపల్ చైర్మన్ గా వినోద్ డి ఈ ఓ గా జానీ ఎం ఈ ఓ గా భరత్ కరస్పాండెంట్ గా లక్ష్మీ నరసింహా హెచ్ఎం గా నవీన వైస్ ప్రిన్సిపల్ గా ఆరిఫా తదితరులు లు చేయించారు అనంతరం ఉత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు కార్యక్రమంలో హెచ్ఎం నరసింహా, కే ఎస్ రామకృష్ణ ఉపాధ్యాయులు మంగాదేవి, ఉష, ప్రసన్న, శాంతిశ్రీ, హుస్సేన్, సింధు, విజయ్, ఈదయ్య పుష్ప తదితరులు పాల్గొన్నారు

## మణుగూరు ప్రభుత్వ వంద పడకల ఆసుపత్రిలో సౌకర్యాలు మెరుగుపరచాలి.

సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా మణుగూరు సబ్ డివిజన్ కార్యదర్శి ఆర్.మధుసూదన్ రెడ్డి




**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్1 (అక్షర వెలుగు):** మణుగూరు ప్రభుత్వ 100 పడకల హాస్పటల్లో సౌకర్యాలు మెరుగుపరచాలని సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా మణుగూరు సబ్ డివిజన్ కార్యదర్శి ఆర్. మధుసూదన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం వంద పడకల హాస్పటల్ ను సందర్శించారు. అనంతరం స్థానిక ఐ.ఎఫ్.టి.యు కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మణుగూరు ప్రభుత్వ 100 పడకల హాస్పటల్ లో పూర్తిస్థాయి వైద్యుల నియమించి, ఏజెన్సీ ప్రజలకు 24 గంటలు వైద్య సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ మణుగూరు ఏరియా అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో అనేక ఆందోళనలు నిర్వహించిన ఫలితంగా కొంత మంది వైద్యులను నియమించి ప్రజలకు వైద్య సేవలు అందించడం, పోస్టుమార్టం సౌకర్యం కూడా కల్పించడం అభినందించ దగ్గ విషయమే అయినప్పటికీ, హాస్పటల్లో కనీస సౌకర్యాలు కల్పించకపోవడం దారుణం అన్నారు. హాస్పటల్లో సిబ్బంది కూర్చోవడానికి కనీసం ఫర్నిచర్ కూడా లేదని విమర్శించారు. అదేవిధంగా గైనకాలజిస్ట్ డాక్టర్ ఉన్నప్పటికీ ఆపరేషన్ చేయడానికి ఆపరేషన్ థియేటర్ గాని, ఎమర్జెన్సీ పరికరాలు గాని లేవన్నారు. ఎమర్జెన్సీ మందులు కూడా లేవన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మరియు ఉన్నతాధికారులు మణుగూరు వంద పడకల ఆసుపత్రి పై దృష్టి కేంద్రీకరించి మణుగూరు ప్రభుత్వ వంద పడకల హాస్పిటల్ లో కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ గారు సూచించినట్లు డాక్టర్లు సమయపాలన పాటించాలని కోరారు. ప్రభుత్వం మణుగూరు వంద పడకల హాస్పిటల్ లో పూర్తిస్థాయి వైద్యులను నియమించి, పూర్తిస్థాయి సౌకర్యాలను కల్పించి ఏజెన్సీ నియోజకవర్గ ప్రజలకు 24 గంటల వైద్య సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. లేక పోతే తమ పార్టీ ఆధ్వర్యంలో కలిసి వచ్చే అన్ని పార్టీలను, సంఘాలను కలుపుకొని ఆందోళన నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశం లో సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా మణుగూరు సబ్ డివిజన్ నాయకులు ఎండీ.గౌస్, యాకయ్య, సంజీవరెడ్డి, వెంకటేశ్వర్లు, జానయ్య, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన పెట్రోల్ డీజిల్ వంటగ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి

మండల అధ్యక్షులు ఎల్పటి అశోక్ కుమార్



**వికారాబాద్, ఏప్రిల్ 1 (అక్షర వెలుగు):** పరిగి నియోజక వర్గం చౌడపూర్ మండల కేంద్రంలో మండల అధ్యక్షులు ఎల్పటి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో. పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ విద్యుత్ చార్జీల పైన నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల నాయకులు మాట్లాడుతూ ఏఐసిసి అధ్యక్షులు రాహుల్ గాంధీ తెలంగాణ రాష్ట్ర పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి పరిగి నియోజక వర్గ వికారాబాద్ డిసిసి అధ్యక్షులు రామ్మోహన్ రెడ్డి గారి పిలుపు మేరకు ఈరోజు చౌడపూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర పెరిగిన గ్యాస్ ధరలకు నిరసనగా సిలిండర్ తో అలాగే పెరిగిన పెట్రోల్ డీజిల్ ధరలకు నిరసనలో భాగంగా ఆటో నీ తాడుతో లాగి నిరసన వ్యక్తం చేయడం జరిగింది పలువురు నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు గారు గల్లీలో కుస్తీ పడుతూ ఢిల్లీలో దోస్తు చేస్తూ బిజెపి టిఆర్ఎస్ ఇద్దరు కలిసి ప్రజల ప్రాణాలతో చెలగాటం అడుతు నిత్యావసరాలు ఐన డీజిల్ పెట్రోల్ గ్యాస్ విద్యుత్ ఆయిల్.పప్పు ధరలను పెంచుతూ సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని వెంటనే పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ విద్యుత్ నిత్యావసర సరుకుల ధరలను తగ్గించి పేద ప్రజలను ఆదుకోవాలని ధరలూ దగించలేని పక్షం లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని పలువురు డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్ టి సెల్ అధ్యక్షులు శివ రామ్ నాయక్ చౌడపూర్ గ్రామ కమిటీ అడుక్షులు చెవ్వ యాదయ్య మండల ప్రధాన కార్యదర్శి దామోదర్ రెడ్డి మండల ఉపాధ్యక్షులు నరసింహ నాయక్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ గౌడ్ సలీం. మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు రషీద్ మండల సీనియర్ నాయకులు దేవ్ జా సన్యాసి కృష్ణయ్య బొర్రా రమేష్ సుమంత్ జాంగిర్ నర్సింలు ఇబ్రహీం శంకర్ లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## మృతురాలి కుటుంబాన్ని పారామర్శించిన మాజీ ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



**పరిగి, ఏప్రిల్ 1 (అక్షర వెలుగు):** పూడూర్ మండలం, అంగడి చిటంపల్లి గ్రామంలో ఇటీవలే హత్యాచారానికి గురై హత్య చెయబడ్డ మైనర్ బాలిక కుటుంబాన్ని పరామర్శించి ఆర్థికసాయం చేసి మనోధ్యైర్యాన్నిఇచ్చిన డి సి సి అధ్యక్షులు మాజీ శాసనసభ్యుడు మాజీ ఎమ్మెల్యే రామోహన్ రెడ్డి వారికి అన్నివిధాలుగా సహాయ సహకారాలు తన తరపున ఉంటాయి అని, ప్రభుత్వం ప్రత్యేకంగా కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షుడు షకీల్ భాయ్, మండల పార్టీ అధ్యక్షుడు సురేందర్ ముధిరాజ్, డైరక్టర్ చెన్నైయ్యగౌడ యువజన సభ్యులు నవీన్ మల్లేష్ రమేష్ చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు

## స్వయం ఉపాధితో ఆర్థికంగా రాణించాలి


పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి



**పరిగి, ఏప్రిల్ 1 (అక్షర వెలుగు):** పరిగి మున్సిపల్ పరిధిలోని ప్యారడైస్ బిర్యానీ హోటల్ ను ప్రారంభించిన పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ఈ కార్యక్రమంలో పరిగి మున్సిపల్ ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్స్, వివిద గ్రామాల సర్పంచ్లు, తెరాస నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పార్టీలకు అతీతంగా అన్ని వార్డుల అభివృద్ధి కి కృషి చేస్తాం

పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి



**పరిగి, ఏప్రిల్ 1 (అక్షర వెలుగు):** పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో పరిగి మున్సిపల్ చైర్మెన్ అశోక్ అధ్యక్షతన జరిగిన మున్సిపల్ సాధారణ సమావేశంలో పాల్గొన్న పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ. పార్టీ లకు అతీతంగా అన్ని వార్డుల అభివృద్ధి కి కృషి చేస్తాం.మున్సిపల్ లో సీసీ కెమెరాలకు నిధులు కేటాయింపు పరిగి పట్టణంలో అక్రమ నిర్మాణలకు తావులేకుండా చర్యలు వేసవి దృష్ట్యా నీటి సమస్య లు లేకుండ ప్రత్యేక చర్యలు ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్, పరిగి సిఐ, ఎస్ఐ, మున్సిపల్ కౌన్సిలర్స్, అధికారులు తదితరులు పాల్గొన్నారు..

# రోడ్డు విస్తరణ పనుల పరిశీలన

పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి



**పరిగి, ఏప్రిల్ 1 (అక్షర వెలుగు):** పట్టణ మున్సిపల్ పరిధిలోని గంజ్ రోడ్డు విస్తరణ పనులను పరిశీలించిన పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ఈ కార్యక్రమంలో పరిగి మున్సిపల్ ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్స్, తెరాస నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మన ఊరు-మన బడి : కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు

పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి



**వికారాబాద్, ఏప్రిల్ 1 (అక్షర వెలుగు):** గండీడ్ మండల కేంద్రంలో మరియు జక్లపల్లి గ్రామంలో మన ఊరు - మన బడి కార్యక్రమం ప్రారంభించిన పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే మాట్లాడుతూ. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం తీసుకొచ్చిన పథకం మన ఊరు-మన బడి-మన బస్తి-మన బడి అని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతోన్న విద్యార్థులకు నాణ్యమైన విద్య, మరుగుదొడ్లు, అదనపు తరగతులు, పాఠశాలలను ఆధునీకరించేందుకు ఈ పథకాన్ని అమలు చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గండీడ్ మండల ప్రజాప్రతినిధులు, గ్రామ సర్పంచ్లు, ఎంపీటీసీలు, స్థానిక నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## డిస్మిస్ అయినా డంపర్ ఆపరేటర్ రకీబ్ కు తిరిగి పోస్టింగ్ ఇవ్వాలి ఇతర సమస్యలు పరిష్కరించాలి

సింగరేణి యాజమాన్యానికి ఆపరేటర్ల విజ్ఞప్తి చేసిన సయ్యద్. నాసర్ పాషా




**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 1 (అక్షర వెలుగు):** గత సంవత్సరం ఆగస్టు 18 వ తేదీ ఓసి 2 లో జరిగిన డంపర్ బొలెరో ప్రమాద ఘటనలో బాధ్యుణ్ణి చేస్తూ యాజమాన్యం ఆగ్రహానికి గురై డిస్మిస్ చేయబడ్డ ఎండి రకీబ్ కు తిరిగి పోస్టింగ్ ఇవ్వాలని మణుగూరు ఏరియా ఆపరేటర్ల సంఘం నాయకులు సింగరేణి యాజమాన్యాన్ని విజ్ఞప్తి చేశారు, శుక్రవారం నాడు ఏరియా ఏపీ ఆపరేటర్ల సంఘం నాయకులు సయ్యద్ నాసర్ పాషా మాట్లాడారు డంపర్ బొలెరో ప్రమాద ఘటనలో ఇద్దరు సింగరేణి కార్మికులు ఒక ప్రైవేటు వాహన డ్రైవర్ కం ఓనర్ మృతి చెందడం బాధాకరం అయినప్పటికీ ఈ ఘటనలో రకీబ్ ను బాధ్యుడిని చేస్తూ డిస్మిస్ చేశారని ఉద్యోగం కోల్పోయి రకీబ్ తో పాటు వారి కుటుంబ సభ్యులు కూడా అనేక రకాలుగా ఇబ్బంది పడుతున్నారన్నారని మానసిక వేదనకు గురి అవుతున్నారన్నారు. రకీబ్ కు తిరిగి ఉద్యోగం కల్పించాలని గుర్తింపు సంఘం ( టి బి జి కె యస్ )తో పాటు అన్ని కార్మిక సంఘాలు కూడా ఇప్పటికే ఎన్నో విధాలుగా యజమాన్యాన్ని విజ్ఞప్తి చేశాయన్నారు ఇప్పటికైనా యాజమాన్యం స్పందించి సత్వరమే ఆయనకు పోస్టింగ్ ఇవ్వాలని కోరారు, అలాగే ఇటీవల ఇంటర్వ్యూలు నిర్వహించిన సి గ్రేడ్,బి గ్రేడ్ ,ఏ గ్రేడ్ పదోన్నతుల ఆర్డర్లు ఇంటర్వ్యూలకు హాజరైన వారి అందరికీ అందజేయాలని విజ్ఞప్తి చేశారు, కొత్తగూడెం రీజియన్ స్థాయిలో గత మూడు సంవత్సరాలుగా నిలిచిపోయిన స్పెషల్ గ్రేడ్ ఖాళీలు భర్తీ చేయాలని,వివిధ ఏరియాల నుండి మణుగూరు లో పనిచేస్తున్న ఆపరేటర్లకు వారి వారి స్వస్థలాలకు వెళ్లేందుకు, ఇతర ఏరియా లో పనిచేస్తున్న ఆపరేటర్లు మణుగూరు వచ్చేటందుకు కౌన్సిలింగ్ నిర్వహించాలని కోరారు, రిఫ్రెషర్ ట్రైనింగ్ కు గోదావరిఖనికి వెళితే రాను బోను ఓడి ఇవ్వాలని, ఆపరేటర్ గా అయితే సూట బుల్ జాబ్ ఇవ్వాలని, ఇన్సెంటివ్ రేట్లు సమీక్షించాలని, శిక్షణ కోసం మణుగూరు వచ్చిన ఆపరేటర్లకు వసతి ఏర్పాటు చేయాల్సిన బాధ్యత సింగరేణి యాజమాన్యానిదే అన్నారు వారికి వసతి ఇవ్వాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆపరేటర్ లు పి. సారయ్య, అజ్గర్ ఖాన్, మాదాసి శ్రీనివాస్ చావా రమేష్ ,వి. వెంకట్ రావు, నరహరి, ఏ పీ రెడ్డి, శేఖర్ మామిడి. రాజు, కె. లెనిన్, ఎం. వేణు యాదవ్, ఎస్. సికిందర్ ,హబీం తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెంచాలి



అనీమియా ముక్త్, క్షయ రహిత జిల్లాగా మార్చాలి

రాష్ట్ర వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వాకాటి కరుణ

మాతా శిశు ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన కమిషనర్

ప్రైవేట్ నర్సింగ్ హోమ్ ల గైనకాలజిస్టులు, ప్రభుత్వ వైద్యులతో విడివిడిగా సమీక్ష సమావేశాలు

**కరీంనగర్, ఏప్రిల్ 1 (అక్షర వెలుగు):** జిల్లాలోని అన్ని ప్రభుత్వాసుపత్రులు, అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రసవాల సంఖ్య పెంచేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వాకాటి కరుణ వైద్యాధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రభుత్వ వైద్యాధికారులు, ప్రోగ్రాం అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ ఆర్ వి కర్ణన్ తో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ వాకాటి కరుణ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులలో పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెంచాలని, అనవసరంగా శస్త్ర చికిత్సలు చేయ వద్దని తెలిపారు. సాధారణ ప్రసవాలకె ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. తల్లి బిడ్డ క్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని అవసరమైతేనే తప్పని పరిస్థితులలో మాత్రమే సిజేరియన్ ఆపరేషన్లు చేయాలని వైద్యాధికారులకు సూచించారు. సాధారణ ప్రసవాలు జరిగే విధంగా ప్రోత్సహించాలని తెలిపారు. అప్పుడే పుట్టిన పిల్లలకు తల్లిపాలు అందించేలా చూడాలని, తల్లిపాల వల్ల పిల్లలకు రోగనిరోధకశక్తి పెంపొందుతుందని తెలిపారు. రక్తహీనత లేని జిల్లాగా, క్షయ రహిత జిల్లాగా మార్చేందుకు వైద్యాధికారులు అందరూ కృషి చేయాలని కోరారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో టెలి కన్సల్టెన్సీ సేవలను సద్వినియోగ పరుచుకోవాలని సూచించారు. ఆరోగ్య మేలాలను, వైద్య శిబిరాలను నిర్వహించాలని అన్నారు. అనంతరము ఉత్తమ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆర్ వి కర్ణన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమ అగర్వాల్, అసిస్టెంట్ కలెక్టర్ మయాంక్ మిత్తల్, జడ్పీ సీఈఓ ప్రియాంక, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జూవేరియా, డాక్టర్ సుధీరా, పెద్దపల్లి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, కరీంనగర్, పెద్దపల్లి జిల్లాల ప్రభుత్వ వైద్యాధికారులు, ప్రోగ్రాం అధికారులు తదితరులు పాల్గొన్నారు. సాధారణ ప్రసవాలకు ప్రాధాన్యత ఇవ్వాలి. కమిషనర్ వాకాటి కరుణ సాధారణ ప్రసవాలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్ర వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వాకాటి కరుణ ప్రైవేట్ గైనకాలజిస్టు లకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రైవేట్ నర్సింగ్ హోమ్ ల గైనకాలజిస్టు లతో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆర్ వి కర్ణన్ తో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ వాకాటి కరుణ మాట్లాడుతూ సాధారణ ప్రసవాలకు ప్రైవేట్ నర్సింగ్ హోమ్ ల లో అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. తల్లి బిడ్డ ఆరోగ్యం దృష్ట్యా , తప్పనిసరి పరిస్థితిలో మాత్రమే శస్త్ర చికిత్స ద్వారా ప్రసవాలు చేయాలని తెలిపారు. ఇతర కారణాల వల్ల శస్త్ర చికిత్సల జోలికి పోవద్దని సూచించారు. మంచి ముహూర్తం, మంచి రోజు అని పేషెంట్లు కోరితే శస్త్రచికిత్స ద్వారా ప్రసవాలు చేయవద్దని, వారికి సాధారణ ప్రసవాల గురించి అవగాహన కల్పించాలని అన్నారు. శస్త్ర చికిత్స ద్వారా జరిగే ప్రసవాల వల్ల మహిళలకు అనారోగ్యం కలుగుతుందని, ఈ విషయాన్ని గర్భిణులకు వారి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించాలని కోరారు. సాధారణ ప్రసవాల సంఖ్య పెంచి జిల్లాను రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలపాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆర్ వి కర్ణన్ మాట్లాడుతూ జిల్లాలో కోవిడ్ కట్టడికి చర్యలు తీసుకొని సఫలత సాధించామని తెలిపారు. కోవిడ్ వ్యాక్సినేషన్ మొదటి, రెండవ దోసులను 100 శాతం పూర్తిచేసి జిల్లాను రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిపామని తెలిపారు. సాధారణ ప్రసవాల సంఖ్య పెంచేందుకు కృషి చేస్తామని అన్నారు. తల్లి బిడ్డల ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. మాతా శిశు ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన కమిషనర్ కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మాతా శిశు ఆరోగ్య కేంద్రాన్ని రాష్ట్ర వైద్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వాకాటి కరుణ శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టర్ తో కలిసి తనిఖీ చేశారు. జిల్లా పర్యటనకు వచ్చిన కమిషనర్ కు జిల్లా కలెక్టర్ ఆర్ వి కర్ణన్ మనం పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ప్రభుత్వ మాతా శిశు ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి పేషెంట్ల తో మాట్లాడి అందుతున్న వైద్యసేవలు, పౌష్టికాహారం తదితర అంశాల గురించి అడిగి తెలుసుకున్నారు. మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో గర్భిణీలకు అందిస్తున్న సేవలను పరిశీలించిన కమిషనర్ సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆరోగ్య కేంద్రంలోని వివిధ విభాగాలను సందర్శించి వైద్యులు అందిస్తున్న సేవలను పరిశీలించారు. ట్రై ఏజ్ గది, గైనిక్ అండ్ నాటల్ ఓపి, ఏ ఎన్ సి 2, ఏఎన్ సి 3, పిల్లల టీకా గది మిడ్ వైఫ్ లెడ్ కేర్ యూనిట్, స్కానింగ్ రూమ్, లేబోరేటరీ, ఆపరేషన్ థియేటర్, బర్తింగ్ యూనిట్, ఓటి కాంప్లెక్స్ తదితర విభాగాలను కమిషనర్ తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆర్ వి కర్ణన్, అదనపు కలెక్టర్ గరిమ అగర్వాల్, అసిస్టెంట్ కలెక్టర్ మయాంక్ మిట్టల్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జువేరియా, ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ రత్నమాల, రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్ జ్యోతి, మాతా శిశు ఆరోగ్య కేంద్రం అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ అలీమ్, జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ సుధాకర్ రెడ్డి, ప్రోగ్రాం అధికారి డాక్టర్ విప్లవ శ్రీ తదితరులు పాల్గొన్నారు.

## స్వరాష్ట్రంలో సబ్బండ వర్గాలకు సంక్షేమ ఫలాలు

కల్యాణ లక్ష్మీ చెక్కులు పంపిణీ చేసిన పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి



**వికారాబాద్, ఏప్రిల్ 1 (అక్షర వెలుగు):** గండీడ్ మరియు మహమ్మదాబాద్ మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 148 మంది లబ్ది దారులకు నంచర్ల గేట్ పల్లవి ఫంక్షన్ హాల్ లో కల్యాణ లక్ష్మీ చెక్కులు పంపిణి చేసిన పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..కల్యాణ లక్ష్మి పథకం పేద ప్రజలకు వరంలాంటిదని, అమ్మాయిల పెళ్లిళ్ల తల్లిదండ్రులకు భారం కాకూడదని సీఎం కేసీఆర్ గారు కుటుంబ పెద్దగా కల్యాణలక్ష్మి పథకం ప్రవేశపెట్టారని పేర్కొన్నారు. పెళ్ళి చేసుకుంటే సహాయం చెయ్యాలని ఏ ప్రభుత్వం ఆలోచించలేదని, ఒక్క తెలంగాణ ప్రభుత్వం మాత్రమే సహాయం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి గండీడ్ మండల ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, స్థానిక నాయకులు, లబ్ది దారులు, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ ఉద్యోగాలకు ఉచిత శిక్షణ

ఏడూళ్ళ బయ్యారం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బి. రాజా గోపాల్



**భద్రాద్రి కొత్తగూడెం ,పినపాక ఏప్రిల్ 1 (అక్షర వెలుగు):** తెలంగాణ ప్రభుత్వం పోలీస్ శాఖలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీ కోసం త్వరలో నోటిఫికేషన్ ప్రకటించనుంది. ఇందులో భాగంగా ఏడూళ్ళ బయ్యారం , కరకగూడెం పోలీస్ స్టేషన్ల పరిధిలోని నిరుద్యోగ యువతకు పోలీస్ శాఖలో ఉద్యోగాలు పొందేందుకు వీలుగా కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేయనున్నారు. అర్హత కలిగిన అభ్యర్థులు తమ బయోడేటా ఫార్మ్ పూర్తి చేసి విద్యార్హత జిరాక్స్ పత్రాలతో జతచేసి ఏడూళ్ళ బయ్యారం , కరకగూడెం పోలీస్ స్టేషన్లలో అందజేయాలని బి. రాజా గోపాల్,ఏడూళ్ళ బయ్యారం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ చెప్పారు . నిరుద్యోగ యువకులు పోలీసు శాఖ తరపున నిర్వహించే ఈ ఉచిత కోచింగ్ సెంటర్ సద్వినియోగం చేసుకొని పోలీసు శాఖలో ఉద్యోగాలు పొందాలని సూచించారు. ఏడూళ్ళ బయ్యారం. సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బి. రాజా గోపాల్,ఏడూళ్ళ బయ్యారం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ టీ.వీ.ఆర్. సూరి, సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్స్ 9440904283 మరియు కరకగూడెం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జి. ప్రవీణ్ కుమార్ సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్ 9515079266.

## మునుగోడు మండల కేంద్రంలో పబ్లిక్ టాయిలెట్స్ ఏర్పాటు చేయాలి

బి ఎస్ పి మండల అధ్యక్షులు పందుల సురేష్



**మునుగోడు, ఏప్రిల్ 1(అక్షర వెలుగు):** మునుగోడు మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన తెలిపారు ఈ సందర్భంగ బి ఎస్ పి మండల అధ్యక్షుడు పందుల సురేష్ మాట్లాడుతూప్రభుత్వ, ప్రైవేటు, కార్యాలయాలు వ్యాపార కేంద్రానికి వచ్చే ఆడపడుచులకు పబ్లిక్ టాయిలెట్లు అందుబాటులో లేకపోవడం వలన అనేక సమస్యలకు కారణం అవుతుంది, అన్ని రకాలుగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో పబ్లిక్ టాయిలెట్స్ లేకపోవడం వలన చుట్టుపక్కల గ్రామాల నుండి వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, ఆవేదన వ్యక్తం చేశారుగ్రామాలలో పనిచేసే ఉద్యోగులు, మహిళా సంఘాల సభ్యులు, వ్యాపారాల నిమిత్తం కోసం మరియు కేంద్రంలో జరిగే ప్రతి వారం నిర్వహించే సంతకి గ్రామాల నుంచి ప్రజలు వేల సంఖ్యలో వచ్చి క్రయ విక్రయాల కి గంటల తరబడి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది అలాంటి పరిస్థితులలో 1 2 టికి ఎక్కడికి వెళ్లలేని పరిస్థితి ఏర్పడుతుంది,పబ్లిక్ టాయిలెట్స్ లేకపోవడం వలన అనేక మంది ప్రజలు తీవ్ర అనారోగ్యానికి గురై మూత్ర సంబంధిత వ్యాధులకు మరియు కిడ్నీల వ్యాధుల బారిన పడుతూఅనారోగ్యం బారిన పడుతున్నారు, అని అన్నారు వెంటనే పబ్లిక్ టాయిలెట్స్ ను ఏర్పాటు చేసి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని బహుజన సమాజ్ పార్టీ డిమాండ్ చేస్తున్నది, అన్నారు ఈ కార్యక్రమంలో హరీష్ ,పట్టణ అధ్యక్షుడు పందుల వెంకన్న, అహ్మద్ రవితేజ, తీగల రమేష్ ,ఈరాపూరి జనార్ధన్, పందులబాలస్వామి,సారపాకగాలబాబు,సింగపంగ సిద్దు, చిలుముల వెంకట్ పాల్గొన్నారు

## జూనియర్ సివిల్ జడ్జిగా మీస కళ్యాణి ఎంపిక



**కరీంనగర్, ఎప్రిల్ 1 (అక్షర వెలుగు):** జిల్లాలోని తిమ్మాపూర్ మండల కేంద్రానికి చెందిన మీస కళ్యాణి జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికయ్యారు. ఆమె చిన్న వయసులో (24)లోనే తొలి ప్రయత్నంలోనే ఈ ఉద్యోగాన్ని సాధించారు. తల్లిదండ్రులు మీస వీరయ్య అరుణ లకు చెందిన కళ్యాణి 1నుండి 10వ తరగతి వరకు గోదావరిఖనిలో, ఇంటర్ హైదరాబాద్ లో, ఎల్ఎల్ బి కాకతీయ యూనివర్సిటీ లో చదివారు. హైదరాబాద్ లోని నల్సార్ యూనివర్సిటీ లో 2020 లో ఎల్ఎల్ఎం పూర్తిచేశారు. చిన్ననాటి నుండి న్యాయ విద్యాభ్యాసం పై అమితాసక్తి ఉండేదని నాటి నుండి ఉన్న కల నేడు సాకారం అయినందుకు చాలా సంతోషంగా ఉందని కళ్యాణి పేర్కొన్నారు.

## బూర్గంపాడు మండల కాంగ్రెస్ (ఐ)పార్టీ నాయకుడు దాసరి సాంబ రాజీనామా



భద్రాద్రి కొత్తగూడెం ఏప్రిల్ 1(అక్షర వెలుగు) శుక్ర వారం బూర్గంపాడు మండల కాంగ్రెస్(ఐ )పార్టీ నాయకులు తెలంగాణ ఉద్యమ కారుడు దాసరి సాంబ కాంగ్రెస్ పార్టీకి మరియు పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసినారు వివరాల్లోకి వేళితే నా రాజీనామాకు కారణాలు వర్గ విబేదాలు గ్రూప్ తగాదాలు మరియు కాంగ్రెస్ పార్టీలో డమ్మీగా ఉండలేక గత సంవత్సరం తేది 1.08.2021 నా తెరాస పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరినాను. చేరిన తరువాత కాంగ్రెస్ పార్టీలో ఎంతో చురుకైన కార్యకర్తగా నాయకుడిగా పని చేశాను, బూర్గంపాడు మండలం లో పినపాక నియోజకవర్గం వర్గ విభేదాలు గ్రూప్ రాజకీయాలు ఎక్కువ అయినాయి నేను వర్గ విభేదాలకు అతీతంగా ఉండటం వలన నన్ను కాంగ్రెస్ పార్టీలో ఏకాకిని చేసిన కాంగ్రెస్ పార్టీ నుండి ఏలాంటి మోరల్ సపోర్ట్ చేయడం లేదు కనీసం నన్ను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గాని పినపాక నియోజకవర్గ నాయకులు గానీ జిల్లా నాయకులు గాని సభలు సమావేశాలకు పార్టీ కార్యక్రమాలకు పిలవడం లేదు దానికి మనస్తాపం చందినను అందుకే కాంగ్రెస్ పార్టీలో ఇమడలేక కాంగ్రెస్ పార్టీకి నా సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నాను శుక్ర వారం నుంచి కాంగ్రెస్ పార్టీ కి నాకు ఎటువంటి సంబంధం లేదు అని పత్రిక ప్రకటన ద్వారా తెలియ చేయడం జరిగినది.

## కరోనా సమయంలో ఏరియా హాస్పిటల్ లో సేవలందించిన పారిశుద్ధ్య మహిళ కాంట్రాక్ట్ కార్మికులకు ఉపాధి చూపించాలి

ఐ. ఎఫ్. టి. యు ఆధ్వర్యంలో ఏరియా జిఎం లలిత్ కుమార్ కి వినతిపత్రం అందజేసిన మహిళ పారిశుద్ధ్య కాంట్రాక్ట్ కార్మికులు



**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 1(అక్షర వెలుగు):** మూడు పర్యాయాలు కరోనా సమయంలో ఏరి యా హాస్పటల్లో సేవల ందించి కరోనా నియ ంత్రణలోకి రావటంతో ఉపాధి కోల్పోయిన ము గ్గురు మహిళా కాంట్రాక్ట్ కార్మికులను ఖాళీలలో సర్దుబాటు చేయాలని కోరుతూ మహిళ కాంట్రాక్ట్ కార్మికులు ఐ.ఎఫ్.టి.యు ఆధ్వర్యంలో ఏరియా ఎస్ఓటుజి ఎండి. లలిత్ కుమార్ కి శుక్రవారం నాడు వినతి పత్రం అందజేశారు, ఈ సందర్భంగా సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ మణుగూరు ఏరియా అధ్యక్షులు మంగీలాల్ మాట్లాడారు, 3 పర్యాయాల కరోనా ఈ సమయంలో సింగరేణి మణుగూరు ప్రాంతీయ వైద్యశాలలో క్వారంటైన్ లో సేవలందించిన కాంట్రాక్ట్ వర్కర్లకు భవిష్యత్తు ఖాళీలలో భర్తీ చేయాలని గతంలోనే లిఖితపూర్వకంగా యాజమాన్యాన్ని మేము కోరామని ఇదే విషయాన్ని అప్పుడు ఇప్పుడు కూడా సివిల్ అధికారుల దృష్టికి కాంట్రాక్టర్ల దృష్టికి కూడా తీసుకెళ్లాం కనికరం లేని కొంతమంది కాంట్రాక్టర్ మల్లారం పారిశుద్ధ్య పనుల్లో ఖాళీలు ఏర్పడిన కూడా ప్రలోభాలకు లొంగి వేరే వారిని పనిలోకి తీసుకున్నారని కానీ వీరిని మాత్రం నిర్లక్ష్యం చేశారన్నారు కష్టకాలంలో ప్రాణాలకు తెగించి ఆకలి చూపిన తెగువతో కరోనా పేషెంట్లకు సేవలందించిన రమణ, కాంతమ్మ, సుజాత సుశీల సునీత మరియు అచ్చమ్మ , పద్మ లకు న్యాయం చేయాలని కోరుతున్నామన్నా రు సివిల్ అధికారులు కూడా కరోనా పోయింది కరోనాతో పాటు పని అయిపోయింది ఇంకా మేమేం చేయాలి అంతా కాంట్రాక్టర్ల ఇష్టం మాకు మాత్రం సంబంధం లేదు అన్నట్లుగా వ్యవహరించడం సరి కాదని ఆయన అభిప్రాయపడ్డారు ఎప్పటికైనా యాజమాన్యం స్పందించి న్యాయం చేయాలని కోరారు,ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు నాయకులు సాగర్, మహిళా పారిశుద్ధ్య కార్మికులు రమణ, అచ్చమ్మ, కాంతమ్మ, సుజాత, సుశీల, సునీత, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలకు అవగాహన పెంచాలి, తల్లిదండ్రులు ఎల్లప్పుడూ పిల్లలపై నిఘా వేయాలి

**దోమ, ఏప్రిల్ 1 (అక్షర వెలుగు):** వేసవి వచ్చిందంటే చాలు స్విమ్మింగ్ ఫూల్‌లు, చెరువులు, నీటి కుంటలు, వాగులు, వంకల్లో పిల్లలు ఈత కొడుతున్న దృశ్యాలు కనిపిస్తుంటాయి. బడి ఈడుకు వచ్చిన చిన్నారుల నుంచి పెద్ద వారి వరకు అందరూ కేరింతలు కొడుతూ ఆనందిస్తుంటారు. వీరిలో వేసవి తాపం తీర్చుకోవడానికి కొందరు, సరదా కోసం ఇంకొందరు, ఈత నేర్చుకోవడానికి మరికొందరు వెళుతుంటారు. అయితే సరదా మాటున పొంచి ఉన్న ప్రమాదాన్ని గ్రహించకుండా నీటిలో దిగడం వల్ల చాలామంది ప్రాణాలు కోల్పోతున్నారు. ప్రతిఏటా ఎంతోమంది విలువైన జీవితాలు నీటిలో కలిసిపోతూ వారి తల్లిదండ్రులకు తీరని దుఃఖాన్ని మిగిలిస్తున్నారు. ఇలా జరగకుండా తల్లిదండ్రులు పిల్లలకు నీటి పట్ల అవగాహన పెంచాలి. సరైన జాగ్రత్తలతోనే ఈతకు వెళ్లేలా చూడాలి. నీటి లోతు తెలియకుండా వాగులు, వంకలు, చెరువుల్లో దిగకుండా చూసుకోవాలి. అప్పుడే ఈత విషాదాన్ని మిగిల్చకుండా సరదా మిగుల్చుతుంది. అప్రమత్తంగా ఉండాలి. వేసవి మొదలైందంటే చాలు పాఠశాల విద్యార్థులకు ఒంటి పూట బడులు అయిపోగానే. మధ్యాహ్నం నుంచి ఖాళీగా ఉండే పిల్లలు దగ్గరలోని చెరువులు, వాగులు, వంకలు, బావుల వద్దకు ఈతకు వెళుతుంటారు. వీరిలో చాలా మంది తమకు ఈత రాకపోయినా స్నేహితులు దిగారనో, ఏమీ కాదు అన్న ధీమాతోనే నీటిలో దిగుతుంటారు. ఇవే ప్రమాదాలకు కారణమవుతుంటాయి. ఇలా జరగకుండా తల్లిదండ్రులు పిల్లల మీద నిఘా వేసి ఉంచాలి. ఈత వచ్చిన వారితోనే పిల్లలను పంపించాలి. తప్పనిసరిగా ట్యూబులు, లైఫ్ జాకెట్లు, సేఫ్టీ రింగ్‌లు ధరించేలా చూడాలి. ఫిట్స్ ఉన్న పిల్లలను సాధ్యమైనంత వరకు నీటి వద్దకు పంపించకూడదు. ఇక కొంతమంది పిల్లలు సాహసం చేస్తున్నామన్న భ్రమలో లోతు తెలుసుకోకుండా, అడుగున ఏముందో ఊహించకుండా చాలా ఎత్తు మీద నుంచి బావులు, చెరువులు, కుంటల్లోకి దూకుతుంటారు. దీనివల్ల నీటి అడుగు భాగంలో ఉండే బురదలో కూరుకుపోయి, నాచులో చిక్కుకుపోయి ప్రాణాలుపోయే ప్రమాదం ఉంది. ఇక కొంతమంది ఈత వచ్చన్న ధైర్యంతో వేగంగా ప్రవహించే కాల్వల్లో దూకి ప్రాణాల మీదకు తెచ్చుకుంటారు. ఈత వచ్చినా సరే ఇలాంటివి చేయకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సరైన అవగాహన కల్పించాలి.







**తీసుకోవలసిన జాగ్రత్తలు ఇవి..**

- నిపుణులైన శిక్షకుల వద్ద, అన్ని సౌకర్యాలు ఉన్న స్విమ్మింగ్ ఫూల్‌లో ఈత నేర్పించాలి.
- చిన్నారులను స్విమ్మింగ్ ఫూల్ వద్ద ఒంటరిగా వదలకూడదు.
- ఫూల్‌లో సేఫ్టీ రింగ్స్, రోప్ అందుబాటులో ఉన్నాయో లేదో చూసుకోవాలి.
- ఫిట్స్, గుండె జబ్బులు వంటి ఆరోగ్య సమస్యలు ఉన్నవారు ఈతకు వెళ్లరాదు.
- వాంతులు, జ్వరం వంటివి ఉన్నప్పుడు స్విమ్మింగ్ చేయకూడదు.
- పురాతన బావులు, చెరువుల్లో కర్రలు, రాళ్లు ఉంటాయి. తొందరపడి దూకితే అవి పొడుచుకొని మృత్యువాత పడే అవకాశం ఉంది.
- సెలవులు ముగిసే వరకు పిల్లలను ఒక కంట కనిపెట్టడం మంచి.
- పిల్లలు పోటీలు పడి కాలువలు, బావుల్లో దూకడం, ఒకరినొకరు నీటిలో ముంచుకోవడం, దాగుడు మూతలు ఆడడం వంటివి చేయకుండా చూసుకోవాలి.
- నీటి ప్రవాహం అధికంగా ఉన్న చోట ఈత కొట్టరాదు.
- నడుము లోతు నీరు ఉండి, ప్రవాహం లేని చోట నేర్చుకోవాలి.
- ఈత కొట్టే సమయంలో వర్షం పడితే బయటకు రావాలి.

తల్లిదండ్రులకు సీపీఆర్‌పై అవగాహన ఉండాలి డా.మునీబ్ దోమ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు పెద్దల పర్యవేక్షణలో పిల్లలు ఈతకు వెళ్లాలి. మునిగిన పిల్లలను సురక్షితమైన ప్రదేశానికి తీసుకెళ్లి తడిబట్టలను తీసివేసి సహాయసహకారాలు అందించాలి. మునిగిన పిల్లలకు శ్వాసగానీ, పల్స్‌గానీ లేకపోయినా సీపీఆర్ చేయాలి. ఛాతీ భాగంలో ఒత్తిడి చేయాలి. నిమిషానికి 30సార్లు రెండు ఇంచులు లోపలికి వెళ్లేటట్లు సీపీఆర్ చేయాలి. తర్వాత వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలి. తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి. దోమ. ఎస్ఐ. విశ్వజన్, పాఠశాల విద్యార్థులకు ఒంటి పూట బడులు మొదలయ్యాయి కాబట్టి మధ్యాహ్నం నుంచి ఖాళీగా ఉండే పిల్లలు దగ్గరలోని చెరువులు, వాగులు, వంకలు, బావుల వద్దకు ఈతకు వెళుతుంటారు. వీరిలో చాలా మంది తమకు ఈత రాకపోయినా స్నేహితులు దిగారనో, ఏమీ కాదు అన్న ధీమాతోనే నీటిలో దిగుతుంటారు. ఇవే ప్రమాదాలకు కారణమవుతుంటాయి. ఇలా జరగకుండా తల్లిదండ్రులు పిల్లల మీద నిఘా వేసి ఉంచాలి. ఈత వచ్చిన వారితోనే పిల్లలను పంపించాలి. తప్పనిసరిగా ట్యూబులు, లైఫ్ జాకెట్లు, సేఫ్టీ రింగ్‌లు ధరించేలా చూడాలి. ఫిట్స్ ఉన్న పిల్లలను సాధ్యమైనంత వరకు నీటి వద్దకు పంపించకూడదు. ఎల్లప్పుడూ పర్యవేక్షణ ఉండాలి.జహిరుద్దీన్ గోడుగోనిపల్లి 6 వ వార్డు మెంబర్, వేసవి వచ్చిందంటే చాలు పిల్లలు ఈత కోసం వెళుతుంటారు. తల్లిదండ్రులు వారిపై నిఘా ఉంచి తగు జాగ్రత్తలు చెప్పాలి. చెరువులు, నీటి కుంటలు, వాగులు, వంకల వద్దకు వెళ్లనివ్వకూడదు. ఈత నేర్పేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలి. బయట చెరువుల వంటి వాటిల్లో నేర్పకుండా స్విమ్మింగ్ ఫూల్‌లో ఈత నేర్పిస్తే మంచిది. ఈత వచ్చిన వారిని కూడా లోతు తెలుసుకోకుండా నీటిలో దిగనివ్వకూడదు.

## నర్సరీ, పాఠశాలను సందర్శించిన సర్పంచ్ సంఘముల అధ్యక్షుడు

**దోమ.సర్పంచ్ కే రాజీ రెడ్డి**



**దోమ, ఏప్రిల్ 1 (అక్షర వెలుగు):** పరిధిలోని మన బడి మన ఊరు అనే కార్యక్రమంలో భాగంగా పాఠశాలలు బాగుపడనున్నాయి అని దోమ మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు కె రాజిరెడ్డి అన్నారు. శుక్రవారం దోమలోని నర్సరీ నీ సందర్శించి మొక్కల పెంపకం సంరక్షణ గురించి నిర్వాహకులకు పలు సూచనలు తెలియజేశారు అనంతరం ప్రైమరీ పాఠశాలను సందర్శించి. విద్యార్థులకు పెడుతున్న మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. భోజనంలో నాణ్యతలోపిస్తే చర్యలు తప్పవని వంట ఏజెన్సీ నిర్వాహకులకు హెచ్చరించారు. నాణ్యమైన ఆహారం అందించాలని మెనూ ప్రకారం భోజనం ఇవ్వాలి అని అన్నారు.

## శ్రీ చైతన్య స్కూల్ ఆధ్వర్యంలో కుటుంబ విశిష్టత అవగాహన సదస్సు



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 1 (అక్షర వెలుగు):** స్థానిక ఇబ్రహీంపట్నం లోని శ్రీ చైతన్య స్కూల్ స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాంలో భాగంగా విద్యార్థులతో కుటుంబం కుటుంబ విశిష్టతలను గురించి అవగాహన కల్పించుటకు ఫ్యామిలీ ఫెస్ట్ కార్యక్రమాన్ని వినోద కన్వెన్షన్ హాల్ లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏజీఎం వెంకట్, కోఆర్డినేటర్ ప్రవీణ్, విద్యార్థుల తల్లిదండ్రులు వచ్చారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ ప్రవీణ్ మాట్లాడుతూ, ప్రస్తుత ఐదవ తరగతి విద్యార్థులకు రాబోయే ఆరో క్లాస్ బ్యాచ్ ప్రమోషన్ల గురించి విద్యార్థులకు విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియపరిచారు. దీనిలో భాగంగా విద్యార్థులు తమ తల్లిదండ్రులను శాలువాలతో సన్మానించి బహుమతులను ఇవ్వడం జరిగింది. దీనిలో భాగంగా విద్యార్థులు డాన్స్ లతో ,స్పీచ్ లతో అందరినీ ఉత్సాహపరిచారు .ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపల్ రమేష్, అకాడమిక్ డీన్, వెంకట్ రాజ్, శ్రీ చైతన్య ప్రోగ్రామ్స్ ని అచీవ్మెంట్ గురించి విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించడం జరిగింది .ఈ అవకాశం ఇచ్చినందుకు విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. పాఠశాల యాజమాన్య కమిటీ ఉపాధ్యాయులకు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# మట్టి మాఫియా లో మాజీ కౌన్సిలర్

**దర్గాగా ప్రభుత్వ భూముల్లో తవ్వకాలు, ఆదమరచిన అధికారులు**



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 1 (అక్షర వెలుగు):** ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ భూముల్లో అక్రమ తవ్వకాలు మట్టి నమ్మి సొమ్ము చేసుకుంటున్న మట్టి మాఫియా చోద్యం చూస్తున్న అధికారులు. మట్టి మాఫియా ఎలాంటి అనుమతులు ఉన్నాయని అడిగినా బెదిరింపులకు దిగుతున్న మాజీ కౌన్సిలర్ సాక్షాత్తు మాజీ రెవెన్యూ అధికారి పేరు చెప్పి మరి మట్టి తవ్వకాలు జరుపుతున్నారు. గోశాల రోడ్డు లో, నరసింహ స్వామి గుడి బైపాస్ రోడ్ లో ప్రతినిత్యం మట్టి మాఫియా చెలరేగి పోతుంది అధికారులు ఎంత ప్రయత్నించినా ఫలితం ఎందుకు లేదంటే రాత్రివేళల్లో 2గంటల నుండి ఉదయం6 వరకు మట్టివాహనాలు నడుపుతున్నట్లు సమాచారం స్థానికుల ద్వారా తెలిసింది. దర్గాగా ప్రభుత్వం చెరువు కాలువలో మట్టి నింపి మరి భూమిని చదును చేసుకుంటున్న అటువైపుగా వెళ్లని అధికారులు నిర్లక్ష్య ధోరణి కొంత మంది రైతుల పేరు చెప్పి పంటపొలాల్లోసైతం మట్టి తవ్వకాలు జరుగుతున్నట్లు సమాచారం వీరిపైన వెంటనే చర్యలు చేపట్టాలని స్థానికులు రైతులు కోరుతున్నారు.మున్సిపాలిటీలో ఉదయాన్నే ఇండ్ల ముందు నుంచి ట్రాక్టర్లు వెళ్లడంతో ఇబ్బందులు పడుతున్నామని, స్థానిక మున్సిపల్ ప్రజలు మొత్తుకుంటున్నారు.ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి మట్టి మాఫియా పై చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

# గురుకుల పాఠశాలలో పురుగుల అన్నం, నీళ్ల చారు

**ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి అలంపల్లి సాయి కిరణ్**



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 1 (అక్షర వెలుగు):** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ యాచారం మండల కమిటీ ఆధ్వర్యంలో నక్కగుట్ట తండా లో ఉన్న గురుకుల పాఠశాలలో విద్యార్థుల సమస్యలను తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ యాచారం మండల కార్యదర్శి ఆలంపల్లి సాయి కిరణ్ మాట్లాడుతూ, గురుకుల పాఠశాలలో విద్యార్థులకు పురుగుల అన్నం నీళ్ళ సాంబార్ పెడుతూ సరైన తాగునీరు వసతి లేకుండా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.హాస్టల్ లో కనీస వసతులు లేకుండా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అని అన్నారు.ఎన్ని సార్లు పై అధికారులకు ఫిర్యాదు చేసిన స్పందించడం లేదు అని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే హాస్టల్ లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు,లేని పక్షంలో సంఘం అధ్వర్యంలో ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ప్రభుత్వానికి చేతనైతే సరైన ఆహారం అందించండి లేకుంటే ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో అయిన మా విద్యార్థులకు భోజనం పెడతామని సవాల్ విసిరారు.ఈ కార్యక్రమం లో నాయకులు సిద్దు,రమేష్,పృథ్వీ,మణికంఠ విద్యార్థులు పాల్గొన్నారు.

# సంస్కృతి మహోత్సవంలో పాల్గొన్న గవర్నర్



(మొదటి పేజీ తరువాయి..) పాలనకు వ్యతిరేకంగా పోరాడటం లో కుమురం భీం వంటి అంతగా వెలుగు లోకి రాని అసామాన్య వీరుల పాత్రను కేంద్ర మంత్రి గవర్నర్ కు వివరించారు. ఏక్ భారత్ శ్రేష్ఠ్ భారత్ వంటి ఇతివృత్తాలతో సహా సుమారు 50 ప్యానెల్స్ ను ఎగ్జిబిషన్ లో ఉంచారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ, భారత దేశానికి స్వాతంత్య్రం వచ్చి 75 సంవ త్స రాలు పూర్తయిన సంద ర్భంగా, మన స్వాతంత్య్ర సమర యోధులు, ప్రత్యేకించి అంతగా ప్రచారం పొందని వీరులు చేసిన త్యాగాలను స్మరించుకొని యువతరానికి స్ఫూర్తిని అందించేందుకు ఈ ప్రదర్శన ఉపయోగ పడుతుందన్నారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ లో భాగంగా దేశంలోని వివిధ ప్రాంతాల్లో స్వాతంత్య్ర సమర యోధులపై ప్రదర్శనలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎన్టీఆర్ స్టేడియంలో కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ మూడు రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు చేతుల మీదుగా ప్రారంభం కానున్న మూడు రోజుల సాంస్కృతిక ఉత్సవంలో దేశంలోని అన్ని ప్రాంతాల నుండి సుమారు 1000 మంది కళాకారులు పాల్గొంటారని ఆయన తెలిపారు.

# రాజ్యాంగంపై వ్యాఖ్యలు సరికాదు

**గవర్నర్‌కు పలువురు ఫిర్యాదు**



**హైదరాబాద్, ఏప్రిల్ 1 (అక్షర వెలుగు):** గవర్నర్ తమిళసైతో రాజ్యాంగ పరిరక్షణ వేదిక నేతలు శుక్రవారం ఉదయం భేటీ అయ్యారు. రాజ్యాంగాన్ని మార్చాలంటూ సీఎం చేసిన వాఖ్యలు వెనక్కి తీసుకునేలా ఆదేశించాలంటూ ఈ సందర్భంగా గవర్నర్‌కు నేతలు వినతి చేశారు. గవర్నర్‌ను కోదండ రామ్, మంద కృష్ణ మాదిగ, అద్దంకి దయాకర్, జాజుల శ్రీనివాస్ గౌడ్ ఇతర నేతలు కలిశారు.

## పటాన్‌చెరులో ఉచిత శిక్షణా కేంద్రం ప్రారంభం

**సంగారెడ్డి, ఏప్రిల్ 1 (అక్షర వెలుగు):** పటాన్‌చెరు పట్టణంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగ అభ్యర్థులకు ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని మంత్రి హరీశ్ రావు ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నిరుద్యోగులు పోటీ పరీక్షలకు ప్రణాళికా బద్ధంగా ప్రిపేర్ కావాలన్నారు. సీఎం కేసీఆర్ యువతకు ఉపాధి కల్పించాలనే పెద్ద ఎత్తున ఉద్యోగ నియామ కాలను చేపట్టారన్నారు. కానీ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పదహారు లక్షల ఉద్యోగాలు భర్తీ చేయడం లేదని విమర్శించారు. వెంటనే అన్ని ఉద్యోగాలను భర్తీ చేయాలని నిరుద్యగులు డిమాండ్ చేస్తున్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఏ మొహం పెట్టుకొని పాదయాత్ర చేస్తారని ప్రశ్నించారు. కేంద్రం వడ్లు కొనుగోలు పైన సంజయ్ రైతులకు సమాధానం చెప్పాలన్నారు.

# అక్రమాలను ప్రశ్నిస్తే హత్య కేసు

(మొదటి పేజీ తరువాయి..) ఉన్నామో ఆధారాలున్నాయి. వాటికి సంబంధించి మా దగ్గర ఫ్లైట్, ట్రైన్, బస్ టికెట్స్ కూడా ఉన్నాయి' అని రాఘవేందర్ అన్నారు. తన పలుకుబడితో మమ్మల్ని టెర్రరిస్టుల్లా చిత్రీకరించాడు. మహబూబ్ నగర్‌లో మంత్రి చేస్తున్న అక్రమాలను ప్రశ్నించిన పాపానికి తమను జైల్లో పెట్టించారని మున్నూరు రవి ఆరోపించాడు. 'శ్రీనివాస్ గౌడ్ తన పలుకుబడితో మమ్మల్ని టెర్రరిస్టుల్లా, నిందితుల ముఠా సభ్యులుగా చిత్రీకరిచాడు. న్యాయపరంగా ఆయన అవినీతిపై లోకాయుక్తలో ఫిర్యాదు చేశాను. ఉద్యమ దశ నుంచి తెలంగాణ కోసం పోరాడాను. మేం ఏ తప్పు చేయలేదు. లై డిటెక్టర్ టెస్టుకు మేం సిద్ధం.. శ్రీనివాస్ గౌడ్ నువ్వు సిద్ధమా.. అసలు ఫరూక్ ఎవరో మాకు తెలియదు. మాపై కుట్రను తనపై కుట్రగా శ్రీనివాస్ గౌడ్ కథ అల్లారు' అని మున్నూరు రవి అన్నారు.

# గుడికందులలో శిలాఫలకం ధ్వంసం

**ఘటనపై మండిపడ్డ ఎమ్మెల్యే రఘునందన్**

**ఘటనపై డిజిపికి ఫిర్యాదు చేస్తామని వెల్లడి**



**హైదరాబాద్, ఏప్రిల్ 1 (అక్షర వెలుగు):** తొగుట మండలం గుడికందుల గ్రామంలో.. ఎమ్మెల్యే రఘునందన్ రావు గురువారం కూరగాయల మార్కెట్ ప్రారంభించారు. ఆ ప్రారంభోత్సవ శిలాఫలకాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. రఘునందన్ గుడికందులలో మినీ కూరగాయల మార్కెట్‌ను ప్రారంభించిన సమయంలో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. టీఆర్ఎస్ నేతలు రఘునందన్‌ను అడ్డుకున్నారు. దీంతో పోలీసుల తీరుపై ఆయన మండిపడ్డారు. ఎమ్మెల్యేగా ఉన్న తాను.. అధికారిక కార్యక్రమాలకు వెళ్తే భద్రత కల్పించరా అని పోలీసులను నిలదీశారు. అయితే ఇప్పుడు గుర్తు తెలియని వ్యక్తులు కూరగాలయ మార్కెట్ శిలాఫలకాన్ని ధ్వంసం చేయడం చర్చనీయాంశం అయింది. ఈఘటనపై ఎమ్మెల్యే రఘునందన్ రావు తీవ్రంగా స్పందించారు. తన మీద దాడి చేయడానికి టీఆర్ఎస్ నాయకులు ప్రయత్నించారని, కానీ ప్రజలు నాకు రక్షణగా నిలవడంతో ఏమిచేయలేక వెనుదిరుగారని బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్ రావు ఆరోపించారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమవేశంలో పోలీసుల తీరుపై రఘునందన్ రావు మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో మార్కెట్ నిర్మిస్తే టీఆర్ఎస్ ప్రభుత్వం ఇంత రాద్ధాంతం చేయడం సరికాదన్నారు. మీటింగ్ ప్రదేశానికి పెద్ద సంఖ్యలో వచ్చిన టీఆర్ఎస్ గూండాలు.. తన మీద దాడి చేయడానికి ప్రయత్నించారని ఆరోపించారు. ఇంత జరుగుతున్న పోలీసులు చోద్యం చూస్తూ కూర్చున్నారన్నారు. తమ కార్యకర్తలు, గ్రామస్థులు టీఆర్ఎస్ గూండాలను అడ్డుకున్నా రన్నారు. అదనపు బందోబస్తు కోసం సీఐ, ఏసీపీలకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. ఒక ఎమ్మెల్యేకే ఈ రాష్ట్రంలో రక్షణ లేదని, ఇక సామాన్యుల పరిస్థితి ఏంటో ఊహించుకోవాలన్నారు. గ్రామస్థులే నన్ను అడ్డుకున్నారని టీఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. తనను మాట్లాడనివ్వకుండా కరెంట్ కట్ చేస్తున్నారని, టీఆర్ఎస్ మీటింగ్ ల్లో కూడా ఇలాగే జరుగుతుందా అని ప్రశ్నించారు. ఈ రోజు సాయంత్రం డీజీపీని కలిసి ఫిర్యాదు చేయనున్నట్లు రఘునందన్ రావు చెప్పారు.

# 2నుంచి ప్రారంభం కానున్న రంజాన్

**ఉద్యోగులకు నమాజు వెసలుబాటు**

**హైదరాబాద్, ఏప్రిల్ 1 (అక్షర వెలుగు):** పవిత్ర రంజాన్ మాసం ఏప్రిల్ 2వ తేదీ నుంచి ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో అన్ని ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న రెగ్యులర్ ఉద్యోగులతో పాటు కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు గంట ముందే ఇంటికి వెళ్లేలా వెసులుబాటు కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఏప్రిల్ 3 నుంచి మే 2వ తేదీ వరకు ముస్లిం ఉద్యోగులు సాయంత్రం 4 గంటలకే తమ విధులు ముగించుకుని ఇంటికి వెళ్లొచ్చని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. నెలవంక దర్శనం మరుసటి రోజు నుంచి ఉపవాస దీక్షలు ప్రారంభం కానున్నాయి. ఇస్లాంలో రంజాన్ మాసానికి అత్యంత ప్రాధాన్యత ఉంది. దివ్య గ్రంథమైన పవిత్ర ఖురాన్ ఈ మాసంలోనే దివి నుంచి భువిపైకి అవతరించింది. దీనికి ప్రతీకగా ఈ మాసంలో ఉపవాసాలను ఆచరిస్తారు. రంజాన్ మాసంలో సూర్యోదయానికి ముందు ముస్లింలు ఉపవాస దీక్షను ప్రారంభించి ప్రార్థనల్లో పాల్గొంటారు. సాయంత్రం సూర్యాస్తమయం అనంతరం ఉపవాస దీక్షను విరమిస్తారు.

# ఎంజిఎం ఘటనలో సిబ్బంది నిర్లక్ష్యం



(మొదటి పేజీ తరువాయి..) ఎర్రబెల్లి శుక్రవారం ఉదయం వరంగల్ ఎంజీఎంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఎంజీఎం ఆస్పత్రిలో ఎలుకలు కొరికిన పేషెంట్ బంధువులతో మంత్రి మాట్లాడారు. అనంతరం కొత్త సూపరింటెండెంట్‌తో కలిసి ఆస్పత్రిలోని వార్డులను పరిశీలించారు. వివిధ వార్డులను సందర్శించి రోగులు పడుతున్న ప్రత్యక్షంగా పరిశీలించారు. శానిటేషన్ పనులను స్వయంగా పరిశీలించిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఎంజీఎం ప్రక్షాళనకు చేపట్టాల్సిన చర్యలపై సమీక్ష చేపట్టారు. రోగిని ఎలుక కొరికిన ఘటన వివరాలను తెలుసుకున్నారు. బాధితుడు శ్రీనివాస్ కుటుంబ సభ్యులను మంత్రి ఎర్రబెల్లి పరామర్శించారు. అతడిని నిమ్స్‌కు తరలించేందుకు ఏర్పాట్లు చేశామని మంత్రి చెప్పారు. బాధితుడి కుటుంబ సభ్యులు కూడా నిమ్స్‌కు తరలించేందుకు ఒప్పుకున్నారన్నారు. అతనికి మంచి వైద్యం అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఘటనపై మగ్ర విచారణ చేస్తున్నాం.. ఎంజీఎంలో జరిగిన ఘటన బాధాకరం. విషమంగా ఉన్న పరిస్థితిలోనే రోగి ఎంజీఎంకు వచ్చారు. ఇదిలావుంటే ఃాష్ట్రవ్యాప్తంగా ఆస్పత్రుల్లో పరిశుభ్రతపై దృష్టిపెట్టామని వైద్యవిద్య సంచాలకులు రమేశ్‌రెడ్డి తెలిపారు. ఇటువంటి ఘటనలు జరగడం సరైంది కాదన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆస్పత్రుల అభివృద్ధి కోసం ఎంతో శ్రమిస్తున్నారని వెల్లడించారు. ఇంకా ఇలాంటివి ఎక్కడైనా ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఆస్పత్రుల్లో పరిశుభ్రత కోసం అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. దవాఖానలోని ఐసీయూలో ఓ పేషెంట్ను ఎలుకలు కొరికిన నేపథ్యంలో మంత్రి దయాకర్ రావు డీఎంఈ రమేష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ గోపితో కలిసి హాస్పిటల్‌లో రోగులకు అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. సంఘటన జరిగిన ఐసీయూని, సానిటేషన్ నిర్వహణను పరిశీలించారు. శ్రీనివాస్ ఆరోగ్య పరిస్థితిని ఎంజీఎం సూపరింటెండెంట్ చంద్రశేఖర్ ద్వారా వివరాలు అడిగి తెలుసుకున్నారు. రోగికి మెరుగైన వైద్యం అందించాలని, శుభ్రత విషయంలో రాజీ పడొద్దని అధికారులను ఆదేశించారు.

Edited, Printed, Published & owned by **GOSUKONDA PRUDHVIRAJU**, Published From, H.No. 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, TELANGANA,
Printed at **GPR PUBLICATIONS**. H.NO: 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, Editor: **GOSUKONDA PRUDHVIRAJU**,
TITLE CODE.TELTEL02057, Cell:8464816456 Email: aksharavelugudaily@gmail.com, Website: www.aksharavelugu.com